వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 172 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | డిసెంబర్ 2024 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|




వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 172 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | డిసెంబర్ 2024 | వెల : రూ 10/-



## నేటి నుంచి అసెంబ్లీ

ఒక్కరోజే..మళ్ళీ 16 నుంచి కొనసాగింపు

-హైదరాబాద్

రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభంకానున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని అసెంబ్లీ సమావేశాలను ప్రారంభించి, యూపీప చైర్‌పర్సన్‌గా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినందుకు ధన్యవాద -మిగతా 3 లో



# ఎయిర్ షో.. అదరహో

- ఆకట్టుకున్న వాయుసేన విన్యాసాలు
- స్వయంగా వీక్షించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు
- కట్టిపడేసిన సాంస్కృతిక కళా ప్రదర్శనలు
- ఉర్రూతలూగించిన బతుకమ్మ పాటలు..కోలాటాలు
- ట్యాంక్‌బండ్‌పై సండే సందడే సందడి
- వైభవంగా ప్రజాపాలన ఏడాది విజయోత్సవాల వేడుకలు

రాహుల్ సిప్లిగంజ్ ధూంధాం

-హైదరాబాద్

ఇసుకేస్తే రాలనంత జనంతో ఆదివారం సంధ్యాసమయంలో ట్యాంక్‌బండ్ కిటకిటలాడిపోయింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏడాది పాలన విజయోత్సవాల ముగింపు వేడుకల సందర్భంగా ఇండియన్ ఫోర్స్ ఆధ్వర్యంలో అజరు నేతృత్వంలో 9 సూర్యకిరణ్ విమానాలతో నిర్వహించిన ఎయిర్‌షో అదరహో -మిగతా 3 లో





## కొత్త రెవెన్యూ చట్టంపై అసెంబ్లీలో బిల్లు

- ధరణి కోసం కొత్త యాప్
- ఈనెల ఒకటి నుంచి ఎన్‌ఐసీకి పోర్టల్ నిర్వహణ బాధ్యతలు
- గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తాం
- రోల్ మోడల్‌గా ఆర్వోఆర్ చట్టం
- విలేకర్ల సమావేశంలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్

సోమవారం నుంచి నిర్వహించబోయే శాసనసభ సమావేశాల్లో కొత్త రెవెన్యూ చట్టం బిల్లును ప్రవేశపెట్టబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. -మిగతా 3 లో



## ఏడాది పాలనంతా ఎడతెగని వంచనే

- ప్రజాస్వామ్యం అపహాస్యం
- భావప్రకటనా స్వేచ్ఛకు భంగం
- నిరసన తెలిపే హక్కే లేకుండా పోయింది
- బీఆర్ఎస్ చార్జిషీట్‌ను విడుదల చేసిన హరీశ్‌రావు

హైదరాబాద్

రేవంత్ సర్కార్ ఏడాది పాలనంతా ఎడతెగని వంచనేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు -మిగతా 3 లో



## సిరియా దేశం లో తిరుగుబాటు

- దేశం విడిచి పారిపోయిన అధ్యక్షుడు అసద్
- అధికారం మాదేనన్న తిరుగుబాటుదారులు
- తాజా పరిణామంపై మిశ్రమ స్పందన

దమాస్కస్

సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ పదవీచ్యుతులయ్యారు. అమెరికా మద్దతు కలిగిన సిరియన్ ఫ్రీ ఆర్మీ' దళాల తిరుగుబాటుదారులు ఆదివారం -మిగతా 3 లో

## తెలంగాణ తల్లికి ఘన నీరాజనం




- మెట్రో కారిడార్లు, స్టేషన్లలో ప్రజాపాలన విజయోత్సవాల సంరంభం
- 25 మెట్రో స్టేషన్లలో 'తెలంగాణ తల్లి' చిత్రాల ఏర్పాటు

హైదరాబాద్

ప్రజాపాలన– ప్రజా విజయోత్స వాలను హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థ ఘనంగా నిర్వహిస్తోంది. ముఖ్యమంత్రి ఎనుముల -మిగతా 3 లో



## రైతులపై మళ్లీ జులుం

- శంభు సరిహద్దులో బాష్పవాయుగోళాల ప్రయోగం
- ఢిల్లీ సరిహద్దులో ముండ్ల కంచెలు, రోడ్లపై మేకులు, ఇనుప బారికేడ్లు
- యూపీ జైళ్లలోనే రైతుల నిరాహార దీక్ష
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్

న్యూఢిల్లీ

కేంద్రం చర్చలకు సిద్ధపడకపోవడంతో తిరిగి ప్రారంభించిన పంజాబ్ రైతుల ఢిల్లీ మార్చ్‌ను హర్యానా పోలీసులు శంభు సరిహద్దు వద్ద మరోసారి అడ్డుకున్నారు. ఫిబ్రవరి నుంచి కాంక్రీట్ కంచె వేసి, కేంద్ర బలగాలను మోహరించి రైతులను అడ్డుకుంటూనే ఉన్నారు. ఇప్పుడు కూడా అదే యుద్ధ వాతావరణం కనిపించింది. ఢిల్లీ సరిహద్దుల్లో ముండ్లకంచెలు, ఇనుప బారికేడ్లతో దారులు మూసేశారు. దీంతో రైతులు తమ పాదయాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. తదుపరి -మిగతా 3 లో

# తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర్ఖత్వం



- కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఆధారంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం
- ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో బీఆర్‌ఎస్‌ఎల్పీ భేటీ
- అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ దిశానిర్దేశం
- హాజరైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు
- కాంగ్రెస్ ఏడాది పాలనపై హరీశ్‌రావు, కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గట్టిగా నిలదీయాలని మాజీ సీఎం, ప్రతిపక్ష నేత కేసీఆర్.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాలను వారికి సూచించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో ఆధారంగా వైఫల్యాలను ఎండగట్టాలని తెలిపారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేసి.. పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్చటం -మిగతా 3 లో

# 43 వేల మంది సైనికుల్ని కోల్పోయాం : జెలెన్‌స్కీ


రష్యాతో మూడేండ్లుగా ఉక్రెయిన్ యుద్ధం



**కీవ్:**
ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో ఇరువైపుల భారీ సంఖ్యలో ప్రాణనష్టం జరిగినట్టు నివేదికలు అంచనా వేస్తున్నాయి. వీటికి సంబంధించి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కీలక ప్రకటన చేశారు. దాదాపు మూడేండ్లుగా చేస్తున్న యుద్ధంలో 43వేల మంది సైనికులను కోల్పోయామన్న ఆయన.. మరో 3.70లక్షల మది సైనికులు గాయాలపాలయ్యారని వెల్లడించారు. డోనాల్డ్ ట్రంప్ మక్రాన్‌లతో భేటీ అయిన ఆయన.. భవిష్యత్తులో మరోసారి రష్యా దాడి చేసే అవకాశం లేనివిధంగా శాంతి ఒప్పందం అవసరమన్నారు. "శాంతికి విఘాతం కలిగించడానికి రష్యా ప్రయత్నాలు చేసింది. మాపై దురాక్రమణకు పాల్పడింది. మాకు న్యాయమైన, శాశ్వత శాంతి అవసరమని డోనాల్డ్ ట్రంప్‌తో చెప్పా. గతంలో మాస్కో పదే పదే వ్యవహరించినట్టుగా కాకుండా మరో సారి తమ శాంతికి విఘాతం కలగకుండా ఆ ఒప్పందం ఉండాలి" అని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లో తక్షణమే కాల్పుల విరమణ అమల్లోకి తేవాలని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ పిలుపునిచ్చారు.

## కొడుకును బావిలో తోసి తల్లి ఆత్మహత్య

-వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలంలో ఘటన



**-నవాబుపేట్**
కొడుకును బావిలో తోసి ఆపై తల్లి కూడా బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలంలో ఆదివారం జరిగింది. ఎస్ఐ అరుణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గేట్ వనంపల్లి గ్రామానికి చెందిన గుళ్ల రాములు, అరుంధతి(35) దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి కుమారుడు రుత్విక్(7), కూతురు ప్రజ్వల ఉన్నారు. శనివారం సాయంత్రం రాములు పొలం వద్దకు వెళ్లాడు. ఇదే సమయంలో అరుంధతికి ఫోన్ కాల్ వచ్చింది. ఆ ఫోన్ మాట్లాడిన తరువాత ఆమె ఏడుస్తూ కూతురు, కుమారుడిని తీసుకుని గ్రామంలోని ఓ బావి వద్దకు వెళ్లింది. మొదట తన కొడుకుని బావిలో తోసేసింది. ఇది చూసిన ఆమె కూతురు భయపడి అక్కడి నుంచి పారిపోయింది. అనంతరం అరుంధతి కూడా బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయాన్ని మృతురాలి కూతురు గ్రామస్తులకు చెప్పడంతో వారు పోలీసులకు, మృతురాలి భర్తకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను వెలికితీసి, పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. చనిపోవడానికి ముందు మృతురాలికి ఎవరు ఫోన్ చేశారు. ఆమె మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం..



**హైదరాబాద్**
తూర్పు హిందూ మహాసముద్రాన్ని ఆనుకుని ఆగ్నేయ బంగాళాఖాతంలో నిన్న ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో, ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) రాష్ట్రానికి వర్ష సూచన చేసింది. ఈ నెల 11, 12 తేదీల్లో రాయలసీమలో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, మరి కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ వివరించింది. రేపు (డిసెంబరు 9) రాష్ట్రంలో పొడి వాతావరణం ఉంటుందని తెలిపింది. కాగా, రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా పయనించి మరింత బలపడుతుందని ఐఎండీ అమరావతి విభాగం వెల్లడించింది. ఇది బుధవారం నాటికి నైరుతి బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుందని తెలిపింది. ప్రస్తుతం అల్పపీడన ప్రాంతానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతోందని వివరించింది.

# ఉక్రెయిన్‌కు అమెరికా నుంచి డాలర్ల వరద

-సాయాన్ని వేగవంతం చేసిన బైడెన్ సర్కారు

ట్రంప్ అధికారంలోకి రావటానికి ముందు కీలక పరిణామం



**వాషింగ్టన్**
అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ ఉక్రెయిన్‌కు సాయాన్ని వేగవంతం చేశారు. ఆ దేశానికి మళ్లీ డాలర్ల వరదను పారించారు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేసే రోజు దగ్గరపడే కొద్దీ.. బైడెన్ సర్కారు ఉక్రెయిన్‌కు సాయాన్ని వేగవంతం చేస్తుండటం గమనార్హం. తాజాగా ఉక్రెయిన్‌కు దీర్ఘకాలంలో దాదాపు బిలియన్ డాలర్లు (రూ. 8.4వేల కోట్లు) సాయం చేస్తామని అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ప్రకటించారు. ఇప్పటికే దేశ కాంగ్రెస్ ఆమెదముద్ర వేసిన ప్యాకేజీల మొత్తాన్ని ట్రంప్ కార్యవర్గం అధికారం చేపట్టకముందే.. కీవ్‌కు అందజేసేందుకు తొందరపడుతోంది. "త్వరలోనే ఈ బాధ్యత కొత్త ప్రభుత్వం చేతికి వెళ్తుంది. వారే ఈ యుద్ధం ఏ మార్గంలో వెళ్లాలో నిర్ణయిస్తారు. మేము కొన్నేండ్లుగా వేసిన బలమైన పునాదిపై వారూ ముందుకెళతారని ఆశిస్తున్నాను" అని లాయిడ్ ఆస్టిన్ వివరించారు. ఈ తాజా ప్యాకేజీల్లో డ్రోన్లు, హిమార్స్ రాకెట్ వ్యవస్థల్లో వాడే మందుగుండు సామగ్రి వంటివి ఉన్నాయి. ప్రస్తుతం ఉక్రెయిన్ యుద్ధం ఉన్న దశను బట్టి వీటి అవసరం చాలా ఉందని నిపుణులు చెబుతున్నారు. ఉక్రెయిన్ సెక్యూరిటీ అసిస్టెన్స్ ఇనీషియేటివ్ కార్యక్రమం కింద వీటిని అందిస్తున్నారు. భవిష్యత్తులో యుద్ధాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ఆయుధ సామగ్రి అందజేస్తున్నామని అమెరికా వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే 725 మిలియన్ డాలర్ల ప్యాకేజీని ఇటీవలే ప్రకటించారు. తాజాగా దానికి అదనంగా 988 మిలియన్ డాలర్ల సామగ్రిని ఇస్తామని బైడెన్ కార్యవర్గం ఉక్రెయిన్‌కు హామీ ఇచ్చింది. అమెరికా నుంచి కీవ్‌కు 2022 నుంచి ఇప్పటి వరకు 62 బిలియన్ డాలర్లు ఆయుధాలు, ఇతర సాయం అందించారు. ఇటీవల కాలంలో ఉక్రెయిన్‌పై రష్యా దాడులను గణనీయంగా పెంచంది. దీనికి తోడు ఉత్తర కొరియా దళాలు కూడా వచ్చి పోరాడటం మొదలు పెట్టాయి. అమెరికా మిత్ర దేశమైన డెన్మార్క్ ఇప్పటికే ఉక్రెయిన్‌కు రెండో విడత సాయం కింద ఎఫ్-16 యుద్ధ విమానాలను ఇటీవలే అందించింది. వీటి సాయంతో తాము రష్యా క్షిపణులను కూలుస్తున్నట్టు జెలెన్‌స్కీ కూడా ధ్రువీకరించారు. రెండేండ్ల నుంచి జరుగుతున్న భీకర యుద్ధంలో నాటో కూటమి ఉక్రెయిన్‌కు అండగా నిలిచింది. ఇటీవల రష్యా భూభాగంలో దాడులకు వీలుగా దీర్ఘశ్రేణి ఆయుధాల వినియోగానికి కూడా అమెరికా నుంచి కీవ్‌కు అనుమతులు లభించాయి.

# అసెంబ్లీ సమావేశాలకు మూడంచెల బందోబస్తు

**-హైదరాబాద్**
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు మూడంచెల బందోబస్తును పోలీసు అధికారులు ఏర్పాటు చేశారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న శాసనసభ సమావేశాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దాదాపు రెండు వేల మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లను చేశారు. అసెంబ్లీ ప్రధాన గేట్ల వద్ద ఏర్పాటు చేసిన బారీకేడ్ల వద్ద అడుగడుగునా సాయుధ పోలీసులను ఏర్పాటు చేయటమేగాక లోనికి వచ్చే ప్రతి ఒక్కరినీ వాహనాలతో సహా సోదా చేసి మరీ లోపలికి వదిలేలా భద్రతా సిబ్బందికి ఆదేశాలు అందాయి. అలాగే, అసెంబ్లీ లాబీలో సివిల్ దుస్తుల్లో పరిసరాలపై కన్నేసి ఉంచేలా సిబ్బందిని నియమించారు. అసెంబ్లీ ప్రధాన గేటు మొదలుకొని లాబీలోకి ప్రవేశించే మార్గాల వద్ద మెటల్ డిటెక్టర్లను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలతో పరిసరాలపై దృష్టిని వేసి ఉంచేలా చర్యలు తీసుకున్నారు. మరోవైపు, అసెంబ్లీ వెలుపల కిలోమీటర్ దూరం వరకు ఎలాంటి సమావేశాలు, ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించకుండా నిషేదాజ్ఞలను విధించారు. అలాగే, అసెంబ్లీ వైపునకు వచ్చే ప్రధాన కూడళ్ల వద్ద సాయుధ పోలీసులతో పాటు అశ్వికదళాలను కూడా బందోబస్తులో వినియోగించారు. అసెంబ్లీలోకి పాసులు లేకుండా ఏ




ఒక్కరినీ అనుమతించరాదని నగర పోలీసు కమిషనర్ సివి ఆనంద్ ఆదేశాలు కింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బందోబస్తుకు ముందస్తుగా అవసరమైతే రంగంలోకి దింపటానికి ఎస్ఐబీ, టీఎస్-ఎస్పీ బలగాలను కూడా సిద్ధంగా ఉంచారు. ముఖ్యంగా, అసెంబ్లీ సమావేశాలను పురస్కరించుకొని విపక్షాలతో పాటు వివిధ యువజన సంఘాలు, విద్యార్థి సంఘాలు అసెంబ్లీ వద్ద ఆందోళనకు దిగే అవకాశమున్నందున వారిని అసెంబ్లీ గేట్ల సమీపంలోకి రాకుండా నిరోధించటానికి నగర టాస్క్‌ఫోర్స్‌తో స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉంటే, ఆదివారం ఉదయం అసెంబ్లీ వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తును సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాంశ్ యాదవ్ స్వీయపర్యవేక్షణలో పోలీసు అధికారులు, సిబ్బంది డ్రెస్ రిహార్సల్స్ నిర్వహించారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద గోల్డ్‌బార్

-300 కిలోల బంగారు కడ్డీ తయారీ

-గిన్నిస్ బుక్‌లో చోటు

**దుబాయ్**
ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు కడ్డీ (గోల్డ్ బార్)ని దుబాయిలో ఆవిష్కరించారు. 300.12 కిలోల బరువు ఉన్న ఈ కడ్డీ ధర రూ.211 కోట్లుగా తయారీదారులు పేర్కొన్నారు. ఎమిరేట్స్ మింటింగ్ ఫ్యాక్టరీ ఎల్ఎల్‌సి తయారు చేసిన ఈ గోల్డ్‌బార్‌ను దుబాయి సౌక్స్ టెన్షన్‌లో శనివారం ప్రదర్శించారు. ప్రపంచంలోనే అత్యధిక బరువున్న బంగారు కడ్డీగా ఈ గోల్డ్ బార్‌ను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుంది. గతంలో అత్యధిక బరువున్న (250కిలోలు) బంగారు కడ్డీని తయారు చేసిన రికార్డు జపాన్ పేరిట ఉండేది. తాజాగా 300 కిలోల గోల్డ్ బార్‌ను తయారుచేసి దుబారు ఆ రికార్డును బద్దలుకొట్టింది. స్వచ్ఛమైన బంగారంతో ఈ భారీ కడ్డీని తయారు చేయడానికి దాదాపు పది గంటల సమయం పట్టిందని ఎమిరేట్స్ మింటింగ్ ఫ్యాక్టరీ ఎల్ఎల్‌సి డిప్యూటీ జనరల్ మేనేజర్ మహమ్మద్ ఖర్సా తెలిపారు. '300 కిలోల గోల్డ్ బార్‌ను తయారు చేయడానికి 8-10 గంటల సమయం పట్టింది. బంగారు కడ్డీని నిర్ణీత ప్రమాణాల ప్రకారం తయారు చేశాం. మేము తయారు చేసింది 300 కిలోల బంగారు కడ్డీ అని నిర్ధరించుకోవడానికి ప్రతిదీ కచ్చితంగా డాక్యుమెంట్ చేశాం. వాటినే గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌కు పంపించాం. బంగారు కడ్డీ విలువ సుమారు 25 మిలియన్ డాలర్లు (93 మిలియన్ యుఎఇ దిర్హామ్‌లు ఉటుంది)' అని ఖర్సా తెలిపారు.



ఈ బంగారు కడ్డీని మింటింగ్ ఫ్యాక్టరీ దుకాణం వెలుపల గాజు పెట్టెలో ప్రదర్శనకు ఉంచారు. దీన్ని చూసేందుకు సందర్శకులు పోటెత్తారు. అనేక మంది సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. భారత్‌లో బంగారం, వెండి ధరలు స్థిరంగా ఉన్నాయి. శనివారం 10 గ్రాముల బంగారం ధర రూ. 78,520 ఉండగా, ఆదివారం నాటికి రూ.30 తగ్గి రూ.78,490కి చేరుకుంది. కిలో వెండి ధర శనివారం రూ.92,978 ఉండగా, ఆదివారం నాటికి అంతే మొత్తంలో ఉంది.

www.prajaswecha.com
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA

# ఎయిర్ షో.. అదరహో

(మొదటి తరువాయి)
అనిపించింది. ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద వాయుసేన విన్యాసాల కార్యక్రమాన్ని, భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డు వద్ద ఉన్న హెచ్ఎండీఏ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. ట్యాంక్‌బండ్‌పై వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు సందర్శించారు.

పిల్లాపాపలు..చిన్నాపెద్దా..అనే తేడా లేకుండా వైమానిక దళాలు ప్రదర్శించిన విన్యాసాలను ఆసక్తిగా తిలకించారు. విమానాలు తమ సమీపానికి వచ్చిన ప్రతిసారీ కేరింతలు కొడుతూ ఎంజాయ్ చేశారు. తమ సెల్‌ఫోన్లలో బంధించారు. వాయుసేన విమానాల ప్రదర్శనతో వీక్షకులు కుటుంబ సమేతంగా సెల్ఫీలు తీసుకోవడం కనిపించింది. ఎయిర్‌షోలో విమానాలు 360 డిగ్రీల కోణంలో తిరగడం, ఫల్టీలు కొట్టడం, ఒకదానినొకటి క్రాస్ చేసుకోవడం, త్రివర్ణ పతాకాన్ని సూచించేలా మూడు రంగుల పొగను ఒక స్వీకెన్స్‌లో విడుదల చేయడం, లవ్ సింబల్, దాని మధ్యలో బాణం గుర్తును గీయడం లాంటి విన్యాసాలు అబ్బురపరిచాయి. 'మా ప్రదర్శనలూ వీక్షించండి' అన్నట్టుగా ఎయిర్‌షో జరుగుతున్న క్రమంలోనే పక్షులు కూడా గుంపులుగా ట్యాంక్‌బండ్‌పై చక్కర్లు కొట్టడం వీక్షకులను కట్టిపడేసింది. ఎయిర్‌షోను, రాహుల్ సిప్లిగంజ్ పాటలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్, ఆయా శాఖల ఉన్నతాధికారులు ట్యాంక్‌బండ్, ప్రసాద్ ఐమాక్స్ థియేటర్ వేదికల నుంచి వీక్షించారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులకు సమాచార శాఖ కమిషనర్ హరీశ్ స్వాగతం పలికారు.

# కొత్త రెవెన్యూ చట్టంపై అసెంబ్లీలో బిల్లు

(మొదటి తరువాయి)
ఒక వైపు ధరణి పోర్టల్ ప్రక్షాళనకు అవసరమైన చర్యలు చేపడుతూనే మరోవైపు దానికి సంబంధించి గత ప్రభుత్వంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ఇంకోవైపు కొత్త రెవెన్యూ చట్ట రూపకల్పనకు శ్రీకారం చుట్టి కొలిక్కి తీసుకొచ్చామని చెప్పారు. సీఎం రేవంత్ నాయకత్వంలో ఏడాది కాలంగా పలు నిర్ణయాలు తీసుకుని, రెవెన్యూ సేవలను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. తద్వారా ఆ విభాగంలో గణనీయనమైన ప్రగతిని సాధించామని వివరించారు. ప్రజాపాలన-విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాలు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికపై పొంగులేటి మాట్లాడారు. ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతల నుంచి టెర్రాసిస్ అనే విదేశీ సంస్థను తప్పించి, కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎన్.ఐ.సీకి వాటిని అప్పగిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈనెల ఒకటి నుంచి ఎన్.ఐ.సీ ఆ బాధ్యతలను చూస్తోందని చెప్పారు. ధరణి పోర్టల్ కారణంగా రైతులు గతంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. తరతరాలుగా తమ యజమాన్యంలో ఉన్న భూములపై వారు సర్వ హక్కులూ కోల్పోయారని చెప్పారు. భూముల వివరాలను ధరణి పోర్టల్‌లో నమోదు చేసే సమయంలో జరిగిన లోపాలు, అక్రమాలు, అవకతవకల వల్ల లక్షలాది మంది రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని వాపోయారు. రైతులు తమ భూములను అమ్ముకోవడానికి గాని, ఆ భూములపై బ్యాంకుల నుంచి రుణాలు పొందడానికి గాని అనేక కష్టాలు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సామాన్యులకు రెవెన్యూ సేవలు అందేలా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ముఖ్యంగా ధరణి సమస్యలపై సమీక్షించి వాటి పరిష్కారానికి మార్గాలను చూపించేందుకు భూ నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ధరణి సమస్యలను పరిష్కరించేందుకు కేంద్రీకృతమై ఉన్న అధికారాలను వికేంద్రీకరించి, మండల స్థాయిలో తహశీల్దార్‌కు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓలకు, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్లకు సమస్యలను అధికారాన్ని అప్పగించామని వివరించారు. ఒకప్పుడు ధరణిలో ఏ ఎంట్రీ మారినా, ఎందుకు మారిందో తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లో కానీ, కాగితాలపైగానీ ఎలాంటి ఆధారం ఉండేది కాదన్నారు. కానీ, ఇప్పుడు ఈ విధానాన్ని మార్చి ధరఖాస్తు వచ్చినప్పటి నుండి సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రతీదాన్ని కంప్యూటర్‌లో ఉంచి ఎవరైనా, ఎప్పుడైనా చూసుకునేలా చేశామని వివరించారు. గత ప్రభుత్వంలో ఏ కారణం చెప్పకుండానే దరఖాస్తులను తిరస్కరించే వారనీ, కానీ ఇప్పుడు దరఖాస్తు తిరస్కరించాల్సి వస్తే తిరస్కరణకు గల కారణాలు వివరిస్తూ నివేదికను తప్పనిసరి చేశామని పొంగులేటి చెప్పుకొచ్చారు.

# నేటి నుంచి అసెంబ్లీ

(మొదటి తరువాయి)
తీర్మానంపై చర్చించి, సంతాప తీర్మానాల అనంతరం సభను మళ్ళీ ఈనెల 16వ తేదీకి వాయిదా వేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. సోమవారమే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఆవిష్కరించనున్నారు. శాసనసభ స్పీకర్, శాసనమండలి చైర్మెన్లతో పాటు మంత్రులంతా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. దాదాపు లక్షమంది మహిళలను తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తరలించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే అన్ని జిల్లాల కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు టార్గెట్లు విధించినట్టు సమాచారం. దీనితో ఆదివారం నుంచే సచివాలయం, ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్ పరిసరాల్లో జనసమ్మర్థం పెరిగింది. ఇక్కడ నిర్వహించిన వాయుసేన విమాన విన్యాసాలకు ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. అన్ని ప్రభుత్వ శాఖలు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో అట్టహాసంగా నిర్వహించిన ప్రజాపాలన వార్షికోత్సవ వేడుకల్లో అధికారపార్టీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులంతా బిజీగా ఉన్నారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు జనసమీకరణ సహా అనేక బాధ్యతలు వారిపై ఉన్నాయనీ, అందువల్ల సోమవారం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభించి, వారం తర్వాత తిరిగి కొనసాగించాలని అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్, శాసనమండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆదివారం అసెంబ్లీ కార్యాలయంలో సమావేశమై నిర్ణయించినట్టు సమాచారం. గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రజాప్రతినిధుల ప్రశ్నలకు రాతపూర్వకంగా సమాధానాలు ఇవ్వాలని స్పీకర్ ప్రసాదరావు ఆదేశించారు. అయితే ప్రజాపాలన విజయోత్సవాల్లో ప్రభుత్వ యంత్రాంగం మొత్తం తలమునకలై ఉండటంతో ఆ పనులు పూర్తికాలేదని తెలిసింది. ఈ వారం రోజుల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలన్నింటికీ రాతపూర్వక సమాధానాలు ఇచ్చాకే, తిరిగి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ వారం రోజుల్లోనే సీఎం సహా కొందరు మంత్రులు ఢిల్లీకి వెళ్లాల్సి ఉందనీ, మంత్రివర్గ విస్తరణతో పాటు కేంద్రం నుంచి రావల్సిన నిధుల విషయంలో అధికారుల్ని కలిసిరావాల్సి ఉన్నట్టు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యుత్ కమిషన్ నివేదికపై కూడా అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఈ నేపథ్యంలో దాన్ని అధ్యయనం చేయాల్సి ఉంది. రైతు భరోసాకు సంబంధించిన విధివిధానాలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని సబ్‌కమిటీ సిఫార్సులనూ పరిశీలించి, ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే చర్చించి, నిర్ణయం తీసుకోనున్నారు. అన్నింటికీ ప్రజాపాలన విజయోత్సవాలే ప్రధాన అవరోధంగా ఉండటం, జిల్లాలు సహా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం అంతా అవే పనుల్లో నిమగ్నమై ఉండటంతో అసెంబ్లీ సమావేశాలను ప్రారంభించి, మళ్లీ వారం తర్వాత పూర్తిస్థాయి చర్చలు జరపాలని ప్రభుత్వం భావిస్తున్నది. స్పీకర్, మండలి చైర్మెన్ల సంయుక్త సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్ తదితర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు.

# తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర్ఖత్వం

(మొదటి తరువాయి)
మూర?త్వమేననీ, ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా..? ఇలా మార్పులు చేసుకుంటూ పోతే ఎలా..? అని చెప్పారు.

ఏడాది కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతోపాటు హైడ్రా, లగచర్ల ఘటనలపై కూడా ప్రశ్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, పద్మారావు గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్ రెడ్డి, మాగంటి గోపీనాథ్, గంగుల కమలాకర్, చింతా ప్రభాకర్, సుధీర్ రెడ్డి, అనిల్ జాదవ్, పాడి కౌశిక్‌రెడ్డి, మాణిక్‌రావు, వివేక్ మందా గౌడ్, బండారు లక్ష్మారెడ్డితో పాటు ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, సుంకరి రాజు, షేర్ సుభాష్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, వంటేరు యాదవ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, మధుసూదనా చారి, మహమూద్ అలీ, రమణ, దేశపతి శ్రీనివాస్, మధుసూదన్ టాటా, వాణి దేవి, రమణరెడ్డి తదితరులున్నారు.

**ప్రజా సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతాం : ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కేటీఆర్**

ప్రజా సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో గళం విప్పి పోరాడుతామనీ, ప్రజలకు అండగా ఉంటామని మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కేటీఆర్ తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో మాజీ సీఎం కేసీఆర్ ఆదివారం దిశా నిర్దేశం చేసిన అనంతరం విలేకరులతో హరీశ్‌రావు, కేటీఆర్ వేర్వేరుగా మాట్లాడారు. ఆరు గ్యారంటీల అమలుకు మొదటి శాసనసభలో చట్టబద్ధత తెస్తామని హామీనిచ్చినా అమలు చేయలేదన్నారు. ఇలాంటి ఎన్నో హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని విమర్శించారు. ఫార్మాసిటీ పేరుతో లగచర్లలో గిరిజనుల భూములను అక్రమంగా లాక్కొని వారిపై కేసులు పెట్టి జైలుకు పంపిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ, రైతు భరోసా రెండు పంటలకు ఇవ్వడంలో విఫలమయ్యారని తెలిపారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం గళం విప్పి పోరాటాలు చేస్తున్నదన్నారు. దళిత బంధు, బీసీ బంధు, గిరిజ బంధు వాటిపై శాసనసభ, శాసన మండలిలో పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వం కలసి రాకపోతే అర్జెంటు మోషన్ ఇచ్చి అయినా.. చర్చలకు పట్టు పడుతామని తెలిపారు.

# సిరియా దేశం లో తిరుగుబాటు

(మొదటి తరువాయి)
ఉదయం రాజధాని డమాస్కస్‌ను ఆక్రమించుకోవడంతో సిరియా తిరుగుబాటుదారుల వశమైంది. అధ్యక్షుడు అసద్ దేశం విడిచి విమానంలో అజ్ఞాత ప్రదేశానికి వెళ్లిపోయారని సీనియర్ సైనిక అధికారి ఒకరు తెలిపారు. దీంతో 24 ఏళ్ల అసద్ పాలనకు తెరపడిందని ఆర్మీ కమాండ్ అధికారులు చెప్పారు. హయత్ తెహ్రీర్ అల్-షామ్ (హెచ్‌టిఎస్), ఫ్రీ సిరియన్ ఆర్మీ (ఎఫ్ఎస్ఎ), ఇతర స్థానిక మిలీషియా గ్రూపులతో కూడిన కూటమి వారం రోజుల తిరుగుబాటులో కీలకమైన నగరాలను ఒకటి తరువాత ఒకటి ఆక్రమిస్తూ చివరి దుర్గమైన డమాస్కస్‌ను స్వాధీనం చేసుకోవడంతో అసద్ ప్రభుత్వం పతనమైంది. తిరుగుబాటు నాయకుడు అబూ మహ్మద్ అల్ జొలాని నేతృత్వంలోని హయత్ తెహ్రీర్ అల్ షామ్ (హెచ్‌టిఎస్) ఒక ప్రకటన చేస్తూ 'ఈ రోజుతో ఒక చీకటి శకం ముగిసింది. కొత్త శకానికి నాంది పలుకుతున్నాం' అని పేర్కొంది. సిరియాలో చోటుచేసుకున్న ఈ నాటకీయ పరిణామాలపై రష్యా, ఇరాన్, ఇరాక్ తదితర పశ్చిమాసియా దేశాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేయగా, అమెరికా, ఫ్రాన్స్, ఇజ్రాయిల్ తదితర దేశాలు దీనిని స్వాగతించాయి. సిరియాలోని డమాస్కస్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని, ప్రభుత్వ ప్రసార కేంద్రాలతో సహా కీలకమైన కేంద్రాలను వశపరచుకున్న తర్వాత తిరుగుబాటు దళ కమాండర్ అహ్మద్ అల్ షరా మొదటిసారి జాతి నుద్దేశించి టెలివిజన్‌లో ప్రసంగిస్తూ, ప్రభుత్వ సంస్థలు వేటితోను మిలిటరీ అప్రోచ్ కాకూడదని హుకుం జారీ చేశారు. అధికారికంగా అధికార మార్పిడి జరిగేంత వరకు మాజీ ప్రధాని మహ్మద్ అల్ జలాలీ ఆధ్వర్యంలోనే పరిపాలన ఉంటుందని చెప్పారు. అయిదు దశాబ్దాల బాత్ పార్టీ నిరంకుశ పాలనకు నేటితో తెర పడింద న్నారు.

# తెలంగాణ తల్లికి ఘన నీరాజనం

(మొదటి తరువాయి)
రేవంత్ రెడ్డి దిశానిర్దేశంతో రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహ నమూనా చిత్రాన్ని రద్దీ ఎక్కువగా ఉండే మెట్రో స్టేషన్లలో ప్రదర్శించింది. 'జయ జయహే తెలంగాణ-జననీ జయకేతనం' అంటూ తెలంగాణ స్ఫూర్తిని అంది పుచ్చుకుంటూ మొత్తం 25 మెట్రో స్టేషన్లలో కొత్తగా రూపొందించిన 'తెలంగాణ తల్లి' చిత్రాలను ఏర్పాటు చేసినట్టు హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు ప్రజాపాలన విజయోత్సవాలను హైదరాబాద్ మెట్రో స్టేషన్ల పరిధిలో జోరుగా నిర్వహిస్తున్నామని చెప్పారు. మెట్రో రైల్ రెండవ దశ ముఖ్య అంశాలను తెలియజేసేలా స్టేషన్ల కాన్‌కోర్స్, ప్లాట్‌ఫామ్‌లపైన స్టాండ్‌లను ఏర్పాటు చేశామని, ప్రధాన మార్గాల్లో మెట్రో పిల్లర్లకు హోర్డింగ్‌లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సంవత్సరం కాలంలో ప్రభుత్వ విజయాలను, మెట్రో సాధిస్తున్న ప్రగతిని వివరించామని వెల్లడించారు. అందమైన విద్యుద్దీపాల అలంకరణతో ముఖ్యమైన మెట్రో మార్గాలు ప్రజలను విశేషంగా అలరిస్తున్నాయి. కాంగ్రెస్ ఏడాది పాలన విజయాలను ఘనంగా ప్రతిబింబించేలా హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థ, నేను సైతం అంటూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటోంది.

# ఏడాది పాలనంతా ఎడతెగని వంచనే

(మొదటి తరువాయి)
విమర్శించారు. ఈ కాలంలో ప్రజాస్వామ్యం అపహాస్యానికి గురైందనీ, భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం వాటిల్లిందని వాపోయారు. నిరసన తెలిపే హక్కే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు 'కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన చార్జిషీట్'ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ%ౌ% రేవంత్ సర్కార్ లోపాలను ఎండగట్టారు. ఆరు గ్యారెంటీల అమల్లోని డొల్లతనాన్ని బట్టబయలు చేశారు. ఆరు గ్యారంటీలతోపాటు ఏడో గ్యారెంటీ అయిన ప్రజాస్వామ్య పాలనను అందిస్తామంటూ అధికారంలోకి వచ్చిన రేవంత్%ౌ% నిరంకుశత్వాన్ని మిగిల్చారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఎరగని నిర్బంధకాండను రుచి చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూళ్లు, హాస్టళ్ల ముందు పికెట్లు, ముఖ్యమంత్రి సొంతూరుకు వెళ్లేందుకు కూడా పోలీసుల అనుమతి, మీడియా, సోషల్ మీడియాపై ఆంక్షలు, రాజకీయ కక్షతో తప్పుడు కేసు బనాయింపు, లైబ్రరీల్లో సైతం లాఠీఛార్జీలు, అశోక్ నగర్‌ను శోకసంద్రంగా మార్చిన వైనాన్ని ఆయన ఈ సందర్భంగా ఏకరువు పెట్టారు. బుల్డోజర్లతో ఇండ్లను కూల్చి పేదల జీవితాలను ఛిద్రం చేశారని వాపోయారు. లగచర్ల లంబాడీల మీద థర్డ్ డిగ్రీని ప్రయోగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రకంగా సీఎం రేవంత్‌రెడ్డి పాలన ఎమర్జెన్సీని తలపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన పాలనంతా ప్రతిపక్షాలకు తిట్లు, ప్రజలను కొట్టుడు, దేవుళ్ల మీద ఒట్లు, తనకు, తన వారికి దోపిడీ సొమ్ము నోట్లంటూ ఎద్దేవా చేశారు. ప్రతీరోజూ ప్రజా దర్బార్ హామీతో అధికారంలోకి వచ్చిన రేవంత్%ౌ% దాన్ని ఒక్క రోజు బాగోతంగా మార్చారని సెటైర్లు విసిరారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామనే హామీని తుంగలో తొక్కారని విమర్శించారు. కేసీఆర్ మార్క్ పాలన దేశానికి దిక్సూచి అయితే, రేవంత్ మార్క్ పాలన దేశం ముందు నవ్వుల పాలైందని దుయ్యబట్టారు. ఎయిర్ పోర్టు రద్దు, ఫార్మాసిటీ రద్దంటూ అనాలోచిత ప్రకటనలతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారని విమర్శించారు.

# రైతులపై మళ్లీ జులుం

(మొదటి తరువాయి)
కార్యాచరణను సోమవారం నిర్ణయిస్తామని నేతలు తెలిపారు. 101 మందితో కూడిన బృందం ఆదివారం కాలినడకన సాగింది. అనుమతి లేని కారణంగా అక్రమ పాదయాత్ర చేయలేరని పోలీసులు మైక్ లో తెలిపారు. 'మీరు రైతులని రుజువు ఉందా?' అంటూ ప్రశ్నించడం వాగ్వాదానికి దారితీసింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు వారిపై టియర్‌గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. రైతుల కండ్లు మండుతుంటే.. సహచర రైతులు అండగా నిలిచారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు అదే కొనసాగడంతో పాదయాత్రను నిలిపివేశారు. పది మంది గాయపడ్డారనీ, ఆరుగురి పరిస్థితి విషమంగా ఉందని రైతు నాయకుడు సర్వన్ సింగ్ పాండర్ తెలిపారు. సమస్యను కేంద్రం పరిష్కరించే వరకు పోరాటాన్ని విరమించేది లేదని స్పష్టం చేశారు.కాగా, ఖనోరీ సరిహద్దులో రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించి ఆదివారం నాటికి 13 రోజులు పూర్తయింది. రైతులు సమ్మె తీవ్రతరం చేయడంతో ఖనోరి, శంభు ప్రాంతాల్లో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. శంభులో నిషేధ ఉత్తర్వులు ప్రకటించారు. ఆ ప్రాంతంలో మొబైల్ ఇంటర్నెట్ సేవలు నిషేధించారు. ఢిల్లీ సరిహద్దుల్లో కూడా భద్రతను పెంచారు. రైతుల డిమాండ్లలో రుణ మాఫీ, మద్దతు ధరలకు చట్టపరమైన రక్షణ వంటివి ఉన్నాయి.

సంపాదకీయం

# నమో అదానీ కుట్ర కహానీ

జాతీయ టీవీ ప్రముఖుడైన రాజ్‌దీప్ సర్దేశారుని మరో మీడియా ప్రముఖుడైన కరణ్ థాపర్ ఇటీవల ఇంటర్వ్యూ చేశారు. దక్షిణ భారత దేశంలో కొన్ని రోజుల పాటు పార్లమెంటు సమావేశాలు జరపాలంటూ వస్తున్న ప్రతిపాదనపై ఏమంటారని కరణ్ ప్రశ్నించారు. అసలు పార్లమెంటు అనేది సక్రమంగా నిర్వహించితే కదా ఎక్కడ పెట్టాలనేది ఆలోచించడానికి అని రాజ్‌దీప్ ఎదురు ప్రశ్న వేశారు. ప్రధాని మోడీ అసలు సభలకు వస్తున్నారా? లోతుగా జరిగిన చర్చలపై సమాధానాలు ఇస్తున్నారా? అదే లేనప్పుడు ఉత్తర దక్షిణ మీమాంస ఏముందని అడిగారు. గత వారం రోజులుగా లోక్‌సభ రాజ్యసభ తీరుతెన్నులు గమనించే వారెవరికైనా కలిగే సందేహమే ఇది. ఎప్పుడు మొదలై ఎప్పుడు వాయిదా పడిపోతున్నాయో, ఎంత మొక్కుబడిగా ఏకపక్షంగా ముగిసిపోతున్నాయో చూస్తుంటే%ౌ%ఒకప్పుడు దేశమంతా వేయి కళ్లతో ఎదురు చూసిన ఉన్నత స్థాయి సభలు ఇవేనా అని అనుమానం వస్తుంది. నోట్ల రద్దు నుంచి కాశ్మీర్ 370 రద్దు వరకూ ఎంత తీవ్రమైన మౌలికమైన అంశమైనా సరే ఎదురు దాడి తప్ప మరే ధ్యాస లేనట్టు వ్యవహరిస్తున్న బిజెపి, ఎన్‌డిఎ వైఖరి చూస్తే మోడీకి అసలు ఈ పార్లమెంటు అంటేనే నచ్చదని స్పష్టమవుతుంది. దానికి తగినట్టే గత పాతికేళ్లలో బిజెపి అధ్యక్ష తరహా పాలన గురించి అనేకసార్లు చర్చకు పెట్టింది. ఇప్పుడు కూడా రాజ్యాంగంపై రెండు రోజుల చర్చ చేస్తామంటున్నారు గనక ఆ సందర్భంలో మళ్లీ ఇది ముందుకు వచ్చే అవకాశముంది. ఒకే దేశం ఒకే ఎన్నిక మంత్ర జపం వాస్తవానికి ఆ దిశలో కేంద్రీకృత పాలన తీసుకువచ్చే కుట్రలో ఒక అడుగు మాత్రమేనని గ్రహించాల్సి వుంది. ప్రజలకూ దేశానికీ అవసరమైన రాజకీయంగా ప్రతికూలమైన అంశాలను దాటవేయడం ప్రతిపక్షాల పీక నొక్కడం మోడీ హయాంలో పరిపాటిగా మారింది. కాకపోతే ఈ సభల్లో మరో అడుగు ముందుకేసి ప్రతిపక్షాల విమర్శకు రివర్స్‌గా తామొక పోటీ ఎజెండా తీసుకురావడం చూస్తున్నాం.

**దేశమంటే అదానీయేనా?**

ఈ సమావేశాలకు కొంచెం ముందుగానే అమెరికా న్యాయశాఖ అదానీ గ్రూపునకు సంబంధించిన అదానీ




గ్రీన్ ఎనర్జీ కార్పొరేషన్ లంచాల భాగోతం బయటపెట్టింది. ఆ దేశ సెక్యూరిటీ ఎక్స్ఛేంజి కమిషన్ (సెక్) కూడా ఆ కంపెనీ విదేశాలలో అవినీతి కార్యకలాపాలపై వాస్తవాలను దాచిపెట్టిందని కేసులో పేర్కొంది. అమెరికా చట్టాలను ఉల్లంఘించినందుకుగాను వారు ఈ విషయం బయటికి తీసుకువచ్చినా నిజానికి దీని ప్రభావం ఎక్కువగా పడింది ఇండియాపైన, అందులోనూ ఎ.పి పైన. పైగా అదానీ కంపెనీ అక్రమాలపై అంతర్జాతీయ స్థాయిలో రభస రేగడం ఇది మూడోసారి. గత రెండు సార్లలాగే ఇప్పుడు కూడా మోడీ సర్కారు ఈ విషయమై గప్‌చిప్‌గా వుండిపోయింది. పైగా ఇది తమ కేంద్రానికి సంబంధంలేని ప్రైవేటు వ్యవహారమని తప్పుకోజూసింది. కేంద్ర సంస్థ సెకి, అప్పుడు సంతకాలు చేసిన ఎపి ప్రభుత్వం, ముడుపులు లబ్ధి పొందినట్టు చెబుతున్న ఎపి నెంబర్1%ౌ%ఇవేవీ ఈ దేశానికి సంబంధం లేనివి కావే? ఈ ఒప్పందాలు జరగలేదనీ వారెవరూ చెప్పడం లేదే? అదానీ ఎదుగుదలతో ఆమూలాంతం ముడిపడిన పాలనా కాలం మోడీదే. దీంతో ఆయనకు కాకపోతే మరెవరికి సంబంధముంటుంది? పైగా సెకీ కేంద్ర సంస్థగానే రాష్ట్రాల మధ్య సమన్వయం చేస్తుంది గనక ఆ రీత్యా కూడా బాధ్యత వహించాల్సింది కేంద్రమే కదా? ఇవన్నీ తెలుసు గనకే పార్లమెంటులో ఈ అంశంపై చర్చ దాటేయడానికి అడుగడుగునా ప్రభుత్వం అడ్డుపడింది. మూడు రోజులు ఈ అంశంపై వివాదంతోనే గడిచిపోయింది. ఈ లోగా బిజెపి యేతర పార్టీలు కూడా కొన్ని చర్చ కోసం పట్టు పట్టకుండా తప్పుకోవడానికి ప్రయత్నించాయంటే అదానీల ప్రభావం ఎంతో తెలుస్తుంది. ఇదే సమయంలో సభ వెలుపల బిజెపి నేతలు మంత్రులు వారిని నడిపించే ఆరెస్సెస్ బాసులు కూడా అదానీపై ఆరోపణలు ఉద్దేశపూర్వకమైనవని ఎదురుదాడి మొదలుపెట్టారు. మీడియాలో వ్యాసాలు రాయించారు. ఇది దేశంపైనే కుట్ర అని పల్లవి ఎత్తుకున్నారు. పార్లమెంటు సలహా సంఘం సమావేశంలో తర్జన భర్జనల తర్వాత రాజ్యాంగంపై రెండు రోజుల పాటు చర్చ జరుపుదామని మధ్యే మార్గంలో ఒక ఒప్పందానికి వచ్చారు. రాజ్యాంగం 75వ వార్షికోత్సవమంటూ ఏకపక్షంగా జరిపేసిన ధోరణి నుంచి మోడీ సర్కారు దిగిరావలసి వచ్చింది. అయితే తీరా చర్చలో వారి కోణం ఏమిటనేది వాస్తవంగా చూడాల్సిందే. కాగా కేంద్రం నిరంకుశ పోకడలు నిరసించడం ప్రతిపక్షాల ఎజెండాగా వుండొచ్చు.

# నజ్రుల్ విప్లవ ప్రేమతత్వం

ఒక విద్రోహి కవిగా నజ్రుల్ ఇస్లాం గురించి ఎప్పుడు మొదటిసారి విన్నానో చెప్పలేను గానీ నక్సల్బరీతో పాటే అప్పటి తూర్పు పాకిస్తాన్‌గా ఉన్న బాంగ్లాలో కూడ ఆ ప్రభావంతో ఏర్పడిన ఎం.ఎల్. పార్టీ గురించి విన్నాను. ఆ పార్టీ బాంగ్లా విప్లవ సంప్రదాయానికి దోహదం చేసిన తొలి విప్లవ తత్వవేత్తలుగా మౌలానా భషానీ, కాజీ నజ్రుల్ ఇస్లాంలను గుర్తించడం విన్నాను 1971లో బాంగ్లా జాతీయోద్య మాన్ని సృజన, విరసం తొలి దశలో (ముక్తి ఫౌజ్ ప్రవేశం దాకా) సమర్థించినప్పుడు సాహిత్య అకా డమీ ప్రచురించిన 'నజ్రుల్ ఇస్లాం జీవితం %-% సాహిత్యం' ఆధారంగా సృజనలో పరిచయం ప్రచురించాం. ఎస్. కె. సంపాదకత్వంలో వెలువడిన 'బాంగ్లాదేశ్‌లో మార్చింగ్ గీతం' కవితానువాదం ప్రచురించాం. నజ్రుల్ ఇస్లాంపై రాయడానికి ఒప్పుకోవడానికి ఆ నేపథ్యం ఉంది. నేను పూణే ఎరవాడ జైలుకు పోయాక కవిత్వాను వాదం మొదలుపెట్టి, కరదీపికగా ఆమె ఇచ్చిన పీటర్ కస్టర్స్ నజ్రుల్‌పై ప్రసంగ వ్యాసాలు చదివాక %-% కమ్యూనిస్టు విప్లవకారుని నుంచి, విప్లవధార అంత స్రోతస్విని గానే ఉంటూ 1921 నుంచి 41 దాకా ఈ దేశం సంపూర్ణ స్వాతంత్ర్యం పొందాలంటే కార్మిక వర్గ రాజకీయ దృక్పథంతోపాటు హిందూ ముస్లిం మత సామరస్యం లక్ష్యాన్ని తీవ్రమైన వ్యగ్రతతో కాజీ నజ్రుల్ ఇస్లాం ఎంచుకున్నాడని అర్థమైంది. ఆయనకన్నా ముందు ఈ అవసరాన్ని గాంధీ గుర్తించినా ఆయనకు కార్మిక వర్గ దృక్పథం లేదు. ఆయన చేపట్టిన సహాయ నిరాకరణోద్యమంతోపాటు ప్రపంచ రాజకీయాల్లో వచ్చిన ఒక కుదుపు వల్ల 'ఖిలాఫత్' ఉద్యమానికి మద్దతివ్వడంతో భారత స్వాతంత్ర్యోద్యమంలో హిందూ ముస్లింలు కలిసి పని చేసే అవకాశం వచ్చింది. కానీ గాంధీకి అప్పటికి సం పూర్ణ స్వాతంత్ర్యం లక్ష్యంగా లేకపోవడం, సహాయ నిరా కరణకు అహింస అనే ఒక పరిమితి ఉండడం రెండూ నజ్రుల్ ఇస్లాంకు అసంతృప్తినే కలిగించాయి. 1926లో కృష్ణనగర్‌లో గాంధీ పాల్గొన్న జాతీయ కాంగ్రెస్ సభలో నజ్రుల్ 'కంధహారీ హొషియార్' (కర్ణధారీ జాగ్రత్త) కవిత ద్వారా అసంతృప్తినే చూపాడు. నజ్రుల్ దేశ స్వాతంత్ర్యం కోసం కలగని అందుకు సైనిక శిక్షణ పొందడానికి 18ఏళ్ల వయసు లోనే సైన్యంలో చేరి కరాచీ పోయాడు. అక్కడ కవిగా మారి, 1917 రష్యాలో బోల్షివిక్ విప్లవ ప్రభావంతో ఉద్యోగం వదిలి, ముజఫర్ అలీ ఆహ్వానంతో కలకత్తా వచ్చి అక్కడే పూర్తి కాలం సాహిత్య రాజకీయోద్యమానికి అంకితమయ్యాడు. అప్పటికింకా పీజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ గానే పని చేస్తున్న కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడై ఆ పార్టీ కోసం ముజఫర్ అలీ స్థాపించిన 'లంగల్' పత్రికకు సంపాదకుడయ్యాడు. ఇప్పుడు అస్సాంలోని బ్రాహ్మణీయ హిందుత్వ రాజకీయాలు ఈసడింపుగా పిలిచే 'మియా' కవిత్వోద్యమం ఈ లంగల్ (నాగలి)ని, లుంగీని తమ అస్తిత్వ చిహ్నాలుగా ఎంచుకుంది. ఇంక 'విద్రోహి' కవితతో, 'ధూమకేతు' పత్రికతో నజ్రుల్ బాంగ్లా సాహిత్యాకాశంలోనే కాదు, రాజకీయ భూమికలో కూడ ఒక రాజీలేని 'విద్రోహి' సంప్రదాయానికి ప్రతీక అయ్యాడు నజ్రుల్ 5, 6 ఏళ్ల వయసప్పుడే బ్రిటిష్ పాలకులు 1905 బాంగ్లా విభజనకు పూనుకున్నారు. ఈ దేశప్రజలను, ప్రజల ఆయువుపట్టయిన రైతాంగాన్ని హిందూ ముస్లింలుగా చీల్చే కుట్రలో 1857లో చేసిన ఒక ప్రయత్నమే మళ్లీ బాంగ్లాలో చేసారు. మొదటి ప్రయత్నంలో బ్రిటిష్ వలస సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా బహదూర్ షా నాయకత్వంలో ఏర్పడిన విశాల ఐక్యసంఘటనను ఓడించి సంస్థానాలను, ఫ్యూడల్ శక్తులను తమకు తాబేదార్లుగా మార్చుకున్నారు గానీ, బ్రిటిషిండియా ఏర్పడి బాంగ్లా రైతాంగాన్ని హిందూ ముస్లింలుగా చీల్చాలన్న కుట్ర మాత్రం విఫలమైంది. దేశ విభజనలో అది సాధ్యమైనా, బాంగ్లా జాతీయ భావన తూర్పు పాకిస్తాన్ ఏర్పడినా అంతర్గతంగా కొనసాగుతూనే ఉన్నది. అందుకు ముఖ్య కారణం 'యుగంతర్' కాలం నుంచి బాంగ్లాలో ఉన్న విప్లవ సంప్రదాయమే. అది తెభాగా, చిటగాంగ్ పోరాటాల్లో నిప్పురవ్వలు ఎగజిమ్మి నాయకత్వ వైఫల్యంతో అణగారి పోయినా మళ్లీ నక్సల్బరీతో స్పష్టమైన రూపాన్ని తీసు కున్నది. అందుకే తెలంగాణలో 1948లో సైనిక జోక్యం వలె బాంగ్లాదేశ్ జాతి విముక్తి పోరాటాన్ని 'ముక్తిఫౌజ్' ప్రధాన స్రవంతి (బూర్జువా) రాజకీయాల్లోకి మళ్లించింది పొరుగు దేశ ప్రధానిగా ఇందిరాగాంధీ. అయితే ఈ కాలమంతా రవీంద్రుని 'సోనార్ బంగ్లా' వలెనే, నజ్రుల్ ఇస్లాం 'విద్రోహి' భావజాలం బాంగ్లా సాహిత్య, సాంస్కృతిక రంగాలపై తమ ప్రభావాన్ని కొనసాగించాయి. భౌతికంగా నజ్రుల్ 'క్విట్ ఇండియా' ఉద్యమానికన్నా ముందే మాట పడిపోయి, మతిస్థిమితం కోల్పోయిన స్థితిలోకి వెళ్లినప్పటికీ. చివరకొక ఆవేదన వంటి ఫిర్యాదుతో నజ్రుల్ ఇస్లాంకు మన దేశ స్వాతంత్ర్యోద్యమంలో దక్కవలసిన స్థానం గురించి ప్రస్తావిస్తాను. మతసామరస్యం కోసం ఆయన సాహిత్యం, సంగీతం, రాజకీయాల్లో చేసిన కృషి రవీంద్రుడికీ, గాంధీకీ తీసిపోనిది. మతసామరస్యం కోసం ఆయన ద్వేషం స్థానంలో ప్రేమను నిలపాలని ఎన్నో ప్రయోగాలు చేశాడు. ఈ ప్రేమతత్వాన్ని స్థాపించడంలో రూమీ, హాఫీజ్‌ల నుంచి, కశ్మీరీ సూఫీ కవిత్వం నుంచి తనకన్నా ముందున్న బాంగ్లా సూఫీ కవుల దాకా అందరినీ ఆకళింపు చేసుకొని బాంగ్లా భక్తి ఉద్యమంలోని సారాన్నంతా గ్రహించి చివరకు వేణువు విరిగిపోయినా పాట ఆగకూడదనే సందేశంతో ఒక ప్రేమభావనతో తన వ్యక్తినే రద్దు చేసుకున్నాడు వచనం కన్నా కూడా శ్రవణ సంగీతంతో ఉత్తేజపరిచే నజ్రుల్ బాంగ్లా కవిత్వం ఇంగ్లీషు నుంచి తెలుగులోకి వచ్చినపుడు ఎంత మౌలికత కోల్పోతుందో 'ప్రళయోల్లాస్' వంటి కవితను అను వదించినపుడు నాకే అనిపించింది. అయినా ఒక సాహసం చేసాను. నజ్రుల్ నుంచి నేను నేర్చుకున్న విప్లవ ప్రేమతత్వం నాలో ఎంత జీర్ణమైందో పాఠకులకు ఎంత అందివ్వగలుగుతున్నానో కాలానికి వదిలేస్తాను.

# 'చిత్ర' విషాదాలు

మనిషికి అత్యవసరాలు తిండి, బట్ట, గూడుతో పాటు అనేకమైన వాటిని నాగరిక మానవుడు సమకూర్చుకున్నాడు. విద్య, వైద్యము, వినోదమూ సామాజిక జీవనంలో అవసరాలుగానే ఉన్నాయి. ఆదిమ మానవుని నుండీ వినోదం, కళ అభివృద్ధి చెంది ఒక సాంస్కృతిక సమూహాన్ని తయారుచేసింది. అందులో భాగంగా శాస్త్ర, సాంకేతిక పెరిగిన కళగా సినిమా మనముందున్నది. సినిమా ఇప్పుడు ఒక పరిశ్రమ. అంటే ఉత్పత్తి కేంద్రం. లాభాలు దాని లక్ష్యం. లాభాలే ఏకైక లక్ష్యమైన వ్యాపారంలో నైతికతను, సజీవకళను వెతుక్కోవడం వృథాప్రయాసే. ఈ మార్కెటు మాయా వ్యూహాల్లో కళ అనే ఎరకు చిక్కిన చేపపిల్లల్లా మారుతున్న సామాన్య ప్రజలు. ప్రజలు, నిత్యజీవన వెతల మోహరింపులో సమస్యల దిగ్బంధనంలో కొన్ని గంటలైనా వెసులుబాటును, వినోదాన్ని వెతుక్కునే స్థలం సినిమా. అలాంటి చిత్ర ప్రదర్శనలు సామూహిక వెర్రినీ ప్రేరేపిస్తున్నాయి. దోపిడీకి ద్వారాలు తెరుస్తున్నాయి. అంతేకాదు, పెంచుతున్న భ్రమల వ్యామోహంలో పడి సామాన్యులు ప్రాణాలనూ బలిపెట్టుకుంటున్నారు. ఇప్పుడు సినిమా అంటే కథకాదు. కళకాదు. సంగీత సాహిత్యాలు కానేకాదు. నేరాలు, ఘోరాలు, వైపరీత్యాలు, విధ్వంసాలు, బూతులు, వికృతచేష్టలు, అంగ విన్యాసాలు, జుగుప్స కలిగించే కదలికలు మొత్తంగా ప్రేక్షకుల్లో అనాగరికున్నీ, క్రూరత్వాన్ని పాదుగొలిపే విచిత్రకళ. అరాచక వ్యాపారం. ఈ వ్యాపారాన్ని ప్రచారం చేయటం కోసం కోట్ల రూపాయలు వెచ్చించడం. సినిమా మొత్తం హీరో చుట్టూ తిప్పడం. హీరోలపై విపరీత మోజును పెంచడం. హైప్‌ను సృష్టించడం, కోట్లాది రూపాయల్ని కొల్లగొట్టడం ఇదీ చిత్రసీమగా మారిపోయింది. అన్ని వందల కోట్లు పెట్టుబడి ఎందుకు పెడుతున్నారు! భారీ బడ్జెట్ సినిమా అనీ, హాలీవుడ్ స్థాయిలో నిర్మించిన మూవీ అని, ఇది మన సమాజానికే గర్వకారణమైనట్టు ప్రచారం చేయటం, ఫ్యాన్స్ పేరుతో పూనకాలు తెప్పించడం వెనకాల కేవలం లాభాలను సొమ్ము చేసుకోవడమే దాగుందనేది మన అభిమాన జనసందోహానికి ఎలా అర్థం కావాలి. వాళ్లు చేసే ఈ వ్యాపారానికి మన ప్రభుత్వాలూ




మద్దతుగా నిలవటం, ప్రజలవైపు నుండి ఆలోచించక పోవటం ఒక విషాదం. భారీ బడ్జెటుతో సినిమా తీశారు కనక బెనిఫిట్ షోల పేరుతో టికెట్ల ధరలు విపరీతంగా పెంచుకోవడానికి తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు జీవోలే జారీ చేయడం చూస్తే చిత్ర విచిత్రంగా తోస్తుంది. ఒకేసారి రూ.800లు టికెటుపై పెంచుతారా! ప్రేక్షకులను దోపిడీ చేయడానికి ప్రభుత్వాలు ఎందుకు అనుమతినిచ్చాయి? అదేమయిన సమాజ శ్రేయస్సును, చైతన్యాన్ని, నీతిని బోధించే సినిమానా? ఎర్రచందనం దొంగ రవాణా చేసేవాళ్లను హీరోలుగా మార్చే పాయింట్‌ను తీసుకుని, ఇంకా బీభత్స కుళ్లురసాన్ని నింపిన సినిమాకు సమాజంలోని పిల్లలు, యువత,ప్రజలు బలికావాలా? పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో హైద్రాబాద్‌లో ఒక అభిమాని ప్రాణాన్ని బలితీసుకున్నది. సినిమా ప్రమోషన్‌లో భాగంగా హీరో అల్లుఅర్జున్ థియెటర్‌కు రావడం, జనం వెర్రిగా ఎగబడటంతో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ చనిపోయింది. ఆమె కుమారుడు శ్రీ తేజ్ పరిస్థితి కూడా విషమంగా ఉందని చెబుతున్నారు. ఏమీటీ దారుణం! పిల్లలూ పెద్దలు అనే తేడాలేకుండా, మొదటిరోజే సినిమా చూడాలనే పిచ్చి కోరికతో ప్రమాదంలో పడి పోవటాన్ని ప్రజలు గమనించి మేలుకోవాలి. అంతమంది జనం, అభిమానులు, సమీకరించబడుతున్నారనీ పోలీసు లకు తెలియదా! ఏ చిన్న న్యాయమైన కోర్కెను తెలపాలని గుమిగూడినా, విద్యార్థులను, యువకులను చెదరగొట్టి ప్రతాపం చూపే పోలీసులు వీటి జోలికి రాకపోవడం ఏమిటి! సంఘటన జరిగిన తర్వాత మృతికి కారకులపై చర్యలు తీసుకుంటామని ప్రకటన చేస్తున్నారు. బెనిఫిట్ షోలకు అనుమతులు ఇవ్వబోమని మంత్రులు చెబుతున్నారు. వందల కోట్ల వేటలో జరిగిన ప్రాణనష్టానికి పాతిక లక్షల పరిహారాన్ని చెల్లించి చేతులు దులుపుకుంటే సరిపోతుందా! ప్రేక్షకులు కూడా భ్రమల్లోంచి బయటపడాలి. నిజ జీవితానికి సినిమాలకు మధ్య దూరం బాగా పెరిగింది. హీరోలూ నిజమైన హీరోలు కాదనీ గుర్తెరగాలి. ప్రయోజనాత్మక సినిమాలు తీయటంలో మన తెలుగు సినిమా వెనుకబడే ఉంది. మలయాళ, తమిళ సినిమాలను చూసైనా నేర్చుకోవాలి. చెత్త, కుళ్లు, అభూత కల్పనలు, తిరోగమన భావాల ప్రచారంతో తీసే సిని మాలు, వాటికి భారీ బడ్జెట్లు, ప్రచారార్భాటాలతో నానా హంగామాలు చేయడం తెలుగు చిత్రసీమకే చెల్లింది. ఇలాంటి వాటినుండి మన పిల్లలను, ప్రజలను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది.

## కడజాతి నాయకులకు ఒక న్యాయం అగ్రకుల నాయకులకు ఒక న్యాయమా

–కాంగ్రెస్ మైనారిటీ సీనియర్ నాయకులు మొహమ్మద్ ఇబ్రహీం



ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 08 షాద్ నగర్ ప్రతినిధి

గత పది ఏళ్లుగా నియంతృత్వ ధోరణి అవలంబించిన వెలమదొర కుటుంబానికి చెందిన దొరలను ఒకానొక సందర్భంలో మాట్లాడిన మాటలను ఒక కులాన్ని ఉద్దేశించి మాట్లాడినట్టుగా చిత్రీకరించి షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకరయ్య పై వెలమ కులస్తుల చేత బురదజల్లే ప్రయత్నం చేయడం పనికిమాలిన చర్య గా తప్పుగా భావిస్తున్నాం. రజక కులానికి చెందిన ఓ పేదింటి బిడ్డ ఎమ్మెల్యే అయినందుకు అగ్రకులాల వారు జీర్ణించుకోలేకపోతున్నారు. కావాలని అక్కసుతో గోరంతను కొండంత చేసి కడజాతి బిడ్డలను దూషిస్తే వేలమ అగ్రకుల అహంకారుల భరతం పడతాం. దీనివెనుక పెద్ద కుట్ర నే జరిగిందని భావిస్తున్నామని ఎంతటి వారినైనా వదిలేది లేదని ఎమ్మెల్యే పి ఏ కు ఫోను చేసి.ఎమ్మెల్యే శంకరయ్య పై దుర్భాషలాడిన వ్యక్తిపై సుమోటోగా కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ నాయకులు ఇబ్రహీం డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు

## శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం చే సామూహిక పారాయణం



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజాపేట, డిసెంబర్ 08

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి శ్రీ శ్రీమన్నారాయణ భజన బృందం సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విష్ణు సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, శ్రీ లలిత సహస్రనామార్చనలు పలు అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిర్రు భాగ్య లక్ష్మి, బోగ లత, అంగన్వాడి టీచర్ భాగ్య, రంగ లక్ష్మి తదితరులున్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళహారతి నైవేద్య సమర్పణ చేశారు. తీర్థ ప్రసాద వితరణ జరిగింది. గ్రామ, ప్రజల క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విష్ణు సహస్రనామ మహిళా బృందం సభ్యులు చెప్పారు.

## హర్యానా గవర్నర్ దత్తాత్రేయకు కంచు విగ్రహం బహుకరణ

గ్రామానికి రావాలని ఆహ్వానించిన ధర్మారెడ్డి గూడెం వాసులు



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి యాదగిరిగుట్ట,డిసెంబర్ 8

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయకు యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డి గూడెం వాసులు కలిసి హర్యానా సాంప్రదాయం ప్రకారం శ్రీకృష్ణ కంచు విగ్రహాన్ని బహుకరించారు. ఆదివారం వారు వివరాలు చెబుతూ ధర్మారెడ్డి గూడెంపు చెందిన వడ్డే ఉపేందర్, గ్యాదరి సిద్ధులు చీర శ్రీకాంత్ లు గవర్నర్ ను కలిసి సత్కరించి గ్రామానికి రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.

## ఉప్పల వారి వివాహ విందు వేడుకల్లో అనీల్ నాయక్



తలకొండపల్లి, డిసెంబర్ 8 ప్రజా స్వేచ్ఛ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వేంకటేశ్ చిన్న కుమారుడు ఉప్పల అనిల్ వివాహ విందు వేడుకలు తలకొండపల్లి ఎక్స్ రోడ్డులో కల్వకుర్తి నియోజకవర్గ అశేష జనసమూహం మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుబ్య తండా యువ నాయకుడు నేనావత్ అనీల్ నాయక్, దేవరాజ్ బావజీ, కుబ్య తండా గ్రామపంచాయతీ నుండి మరి కొంతమంది యువకులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములపై హక్కులు.. త్వరలోనే నిర్ణయం తీసుకుంటం

– మంత్రి పొంగులేటి



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ

అసైన్డ్ భూములపై హక్కులు.. త్వరలోనే నిర్ణయం తీసుకుంటం పొంగులేటి కొన్నిచోట్ల పొజిషన్లో పేదలుంటే,రికార్డులు ధనవంతుల పేర్లపై ఉన్నాయి. అట్లాంటి భూములపై పేదలకు పట్టాలు ధరణి పేరుతో ప్రభుత్వ భూములు కబ్జా చేసిన్రు.. వాటిపై ఎంక్వైరీ చేస్తున్నం వీఆర్వోల్లో అర్హత ఉన్న వెయ్యి మందిని సర్వేయర్లుగా తీసుకుంటం ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఆర్వోఆర్ చట్టం ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితా ఒకేసారి తయారు చేస్తాము గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూములపై పేదలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తామని,వాటి క్రయవిక్రయాలు జరిగేలా పట్టాలు ఇస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.దీనిపై ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల్లోని పేదలకు గతంలో ఇందిరమ్మ సర్కార్ అసైన్డ్ భూములు ఇచ్చింది.అయితే అవసరాలకు వాటిని అమ్ముకోలేని పరిస్థితి ఉంది.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే ఆ అసైన్డ్ భూములపై పేదలకు పూర్తి హక్కులు కల్పిస్తాం.ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదలకు పంచడం.అది భూమి అయినా..ఇండ్లు ఇవ్వడమైనా' అని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హుల వివరాలను ఒకేసారి యాప్లో ఎంట్రీ చేస్తామని,అందులో నుంచే దశలవారీగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ఆయన చెప్పారు.రాష్ట్రంలో రికార్డుల్లో ఉన్న భూమికి,ఫీల్డ్లో ఉన్న భూమికి పొంతనలేదు.ఇది గత పదేండ్లలో ఎక్కువైంది.ధరణి వచ్చాక లెక్కలు ఏమాత్రం సరిపోలడం లేదు.రైతుబంధు కోసం ధరణిలో భూములు నమోదు చేసినట్టు తేలింది.కొన్నిచోట్ల పొజిషన్లో పేదోడు ఉండి వ్యవసాయం చేస్తుంటడు.ఆ పేదోని పేరు మీద పట్టా ఉండదు.అదే భూమి ధనవంతుడి పేరు మీద, బీఆర్ఎస్ లీడర్ల పేరు మీద ఉంటది.అట్లాంటి భూములన్నింటిపైనా ఎంక్వైరీ చేస్తం.ఆ ధనవంతుల పేరు మీద ఉన్న భూమిని నిజంగా పొజిషన్లో ఉన్న పేదోడి పేరు మీదకు మారుస్తాం తిరుమలగిరి మండలంలో పైలట్ ప్రాజెక్ట్ చేస్తే 2,600 ఎకరాల్లో పొజిషన్లో ఉన్న రైతులు పట్టాలు లేకుండా సాగు చేసుకుంటున్నారు.త్వరలోనే వారికి సీఎం చేతుల మీదుగా పట్టాలు అందజేస్తం అని వెల్లడించారు.సర్వేయర్లుగా వీఆర్వోలు..రాష్ట్రంలో భూముల హద్దుల విషయంలో పంచాయితీలు ఎక్కువగా ఉన్నాయని గుర్తించామని పొంగులేటి తెలిపారు.గెట్టు పంచాది పరిష్కరించుకుందామని ఎవరైనా సర్వేకు పెట్టుకుంటే నెలల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. కారణం ఏంటంటే రాష్ట్రవ్యాప్తంగా 232 మంది సర్వేయర్లు మాత్రమే ఉన్నారు. 10 వేలకు పైచిలుకు రెవెన్యూ గ్రామాలకు అంత తక్కువ మంది సర్వేయర్లు మాత్రమే ఉండటం ఏంటి? అందుకే త్వరలో వెయ్యి మంది సర్వేయర్లను తీసుకుంటున్నం. గతంలో ఉన్న వీఆర్వోల నుంచే సర్వేయర్లను తీసుకుంటాం వారికి ప్రత్యేకంగా ఆరు నెలల పాటు శిక్షణ ఇస్తాం అని చెప్పారు.ధరణి అక్రమాలపై విచారణ చేస్తున్నం..గత ప్రభుత్వం ధరణిని ప్రైవేట్ఏజెన్సీ టెర్రాసిస్కు అప్పగించి భూములను ఆగం జేసిందని పొంగులేటి మండిపడ్డారు.ధరణి పోర్టల్ ను ఎన్ఐసీకి అప్పగించినం త్వరలోనే టెర్రాసిస్లో జరిగిన వ్యవహారాలపై ఎంక్వైరీ చేస్తం ధరణిని అడ్డం పెట్టుకుని ప్రైమ్ ఏరియాల్లో 2 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేట్పట్టాలు చేశారు. సిద్దిపేటలో దాదాపు 200 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇట్లనే మాయం చేసి,40 మంది పట్టాలుగా మార్చుకున్నరు.ఆ తరువాత ఆ భూమిని కంపెనీలకు అమ్ముకున్నారు. వీటన్నింటిపై ఎంక్వైరీ చేయిస్తున్నం.58,59 జీవోలను అడ్డం పెట్టుకుని అక్రమంగా 19 ఎకరాలు రెగ్యులరైజ్ చేసుకున్నరు.ఆ 2 వేల ఎకరాలు,ఈ 19 ఎకరాలు ప్రొహిబిషన్లో పెట్టినం అని తెలిపారు.రంగనాయక సాగర్దగ్గర మాజీ మంత్రి హరీశ్రావు ఒకసారి భూసేకరణకు నోటిఫికేషన్ఇచ్చాక,మళ్లీ డినోటిఫై చేయించి.. ఆ రైతులను భయపెట్టి పట్టాలు చేసుకున్నారు.దీనిపైనా ఎంక్వైరీ చేస్తున్నాం.రిపోర్ట్ వచ్చాక చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం అని చెప్పారు. ధరణి స్థానంలో కొత్త పోర్టల్.. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఆర్వోఆర్–2024 చట్టం తీసుకొస్తామని పొంగులేటి వెల్లడించారు.ధరణి స్థానంలో కొత్త వెబ్పోర్టల్వస్తుంది.ఇప్పుడు ఒక పట్టాదారు కాలమ్మాత్రమే ఉన్నది. కొత్తగా తెచ్చే పోర్టల్లో 12 నుంచి 14 కాలమ్లు ఉంటాయి.పోర్టల్లోనే కాకుండా మాన్యువల్గానూ ఆ కాలమ్రికార్డును నిర్వహిస్తం ప్రభుత్వ భూములన్నింటికీ లాక్వేసి కబ్జా కాకుండా కాపాడుతాం అని తెలిపారు. నేను ప్రభుత్వంలో నెంబర్ 2,3 కాదు.. నెంబర్11. నా వెంట 15 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని ప్రభుత్వం నాకు ప్రాధాన్యం ఇస్తుందనేది అబద్ధం అవకాశం వచ్చింది మంత్రిగా సేవలు అందిస్తున్న.నేనే రాజకీయాల్లోకి రాకముందే కాంట్రాక్టర్?ను.ఇప్పుడు నా బంధువులు,కుటుంబ సభ్యులు కంపెనీలలో ఎక్కడైనా డైరెక్టర్లుగా ఉన్నారు కావొచ్చు. ఆనాడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్పార్టీలోనూ నేను ఉన్నాను.మరి అప్పుడేందుకు ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ గురించి మాట్లాడలేదు.ఇప్పుడెందుకు గుర్తుకొస్తున్నది.వాళ్లవన్నీ అవకాశవాద రాజకీయాలు. ఈడీకి నా దగ్గర ఏం దొరకలేదు. అంత అనుమానం ఉంటే అర్ధరాత్రి పూట కేంద్రంలో నంబర్ 1,2లను పోయి కలిసిండు కదా!వాళ్లనే అడిగి తెలుసుకోవాలి నా ఇంట్లో ఏం దొరికిందో"అని అన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కమిటీ లీగల్ సేల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఈ కలిసిన కాంగ్రెస్ నేతలు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ


పొన్నం అశోక్ గౌడ్ గారు, చైర్మన్, లీగల్ సెల్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ( TPCC ) నేతృత్వంలో, వివిధ కోర్టుల (బార్ అసోసియేషన్లు) నుండి న్యాయవాదులు 2024 డిసెంబర్ 7న గాంధీ భవన్, హైదరాబాద్లో లీగల్ సెల్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి చేరారు. ప్రధానంగా పాల్గొన్న వారు: ఉమా శంకర్ గారు, దేవ గారు, భూపాల్ గారు, మోమిన్ రోషన్ జమీర్ సాహబ్, కమలాకర్ గారు, నరేంద్ర గారు, ప్రకాష్ రెడ్డి గారు, ఇనయతుల్లా సాహబ్, పి. గణేష్ గారు, ప్రభాకర్ గారు, రత్న రెడ్డి గారు, సిలం గారు, భాను చంద్ర గారు, లూక్మాన్ గారు, smr హాష్మి సాహబ్, ప్రమీలా గారు, ప్రకాషంత్ గారు, దసరి శ్రీనివాస్ గారు, రాజేష్ గారు, వరాలక్ష్మీ గారు, గ్రేస్ శీబా రాణి గారు, విజయ్ కుమార్ యాదవ్ గారు, ఖదీజా ఖనమ్ సాహెబా, నూర్ జహాన్ సాహెబా, కౌసర్ సాహెబా మరియు ఇతర లీగల్ సెల్ సభ్యులు, న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పొన్నం అశోక్ గౌడ్ గారు, చైర్మన్, లీగల్ సెల్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (TPCC ) నేతృత్వంలో, వివిధ కోర్టుల (బార్ అసోసియేషన్లు) నుండి న్యాయవాదులు 2024 డిసెంబర్ 7న గాంధీ భవన్, హైదరాబాద్లో లీగల్ సెల్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి చేరారు. ప్రధానంగా పాల్గొన్న వారు: ఉమా శంకర్ గారు, దేవ గారు, భూపాల్ గారు, మోమిన్ రోషన్ జమీర్ సాహబ్, కమలాకర్ గారు, నరేంద్ర గారు, ప్రకాష్ రెడ్డి గారు, ఇనయతుల్లా సాహబ్, పి. గణేష్ గారు, ప్రభాకర్ గారు, రత్న రెడ్డి గారు, సిలం గారు, భాను చంద్ర గారు, లూక్మాన్ గారు, smr హాష్మి సాహబ్, ప్రమీలా గారు, ప్రకాషంత్ గారు, దసరి శ్రీనివాస్ గారు, రాజేష్ గారు, వరాలక్ష్మీ గారు, గ్రేస్ శీబా రాణి గారు, విజయ్ కుమార్ యాదవ్ గారు, ఖదీజా ఖనమ్ సాహెబా, నూర్ జహాన్ సాహెబా, కౌసర్ సాహెబా మరియు ఇతర లీగల్ సెల్ సభ్యులు, న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజపేట మండలంలోని సమస్యలన్నీ పరిష్కరిస్తానన్న బీర్లకు సన్మానం



**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజపేట డిసెంబర్ 8**
తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన 10 సంవత్సరాల కాలంలో జరగని అభివృద్ధి కేవలం ఒక సంవత్సరంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో జరగడంతోపాటు రాజపేట మండలాన్ని ఆదర్శ మండలం గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు చెబుతూ ఆదివారం రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పాలన పూర్తి ఏడాది గడిచిన సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రాజపేట మండలంకు పాలెం గండి ద్వారా గొలుసు కట్టు చెరువులను రెండు నెలల్లో పూర్తి చేయనున్నట్లు, బీజీల నిర్మాణాలు, బీటీ రోడ్ల నిర్మాణాలు త్వరలోనే చేపట్టనున్నట్లు మండలంలోని అన్ని శాశ్వత సమస్యల పరిష్కారాలు చేపట్టనున్నట్లు హామీ ఇవ్వడంతో ప్రజల పక్షాన కృతజ్ఞతలు చెబుతూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో బొందుగుల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాల్దే శ్రీకాంత్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాలోతు విటల్ నాయక్, రేగు సిద్ధులు, ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల యాదేశ్,యువజన విభాగం మండల శాఖ అధ్యక్షులు బల్ల మహేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గౌటె లక్ష్మణ్, మాజీ సర్పంచి అంకతి బాలయ్య, ఎస్టీ సెల్ జిల్లా విభాగమ అధ్యక్షులు రాంజీ నాయక్, నర్సిటట్టి కనకయ్య, మేడిశెట్టి సురేష్, రేణిగుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్, నాగపురి భాస్కర్ తదితరులు ఉన్నారు.

## రూ. 6 లక్షల ఎల్ఓసి చెక్కు అందజేత



**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజాపేట,డిసెంబర్ 08**
రాజపేట మండలం బొందుగుల గ్రామం చెందిన బొమ్మ నాగమణి అనారోగ్యం కారణంగా నిమ్స్ ఆస్పత్రిలో చేరగా ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న నాగమణికి వైద్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి ద్వారా 6,00,000 విలువైన చెక్కును మంజూరు చేసి అందజేశారు. ఆదివారం అట్టి చెక్కును నాగమణి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బొందుగుల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాల్దే శ్రీకాంత్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాలోతు విటల్ నాయక్, రేగు సిద్ధులు, ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్, బల్లయాదేశ్, గౌటి లక్ష్మణ్, అంకతి బాలయ్య, రాంజీ, నర్సిటట్టి కనకయ్య, మేడిశెట్టి సురేష్, రేణిగుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్, నాగపురి భాస్కర్ తదితరులు ఉన్నారు.

## యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన "బల్ల" సోదరులకు బీర్ల ఐలయ్య సన్మానం.



**ప్రజా స్వేచ్ఛప్రతినిధి రాజాపేట,డిసెంబర్ 8**
రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన బల్లయాదేశ్ ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కాగా రాజపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా అతని సోదరుడు బల్ల మహేష్ ఎన్నికయ్యారు. ఆదివారం ఈ సందర్భంగా బల్లయాదేశ్ నేత బల్ల మహేష్ నేత అన్నదమ్ములను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేకంగా అభినందించి శాలువలతో సత్కరించారు. ఈ కార్ర్యమంలో రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్,ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ సిలివేరు బాలరాజు గారు,విఠల్ నాయక్ , రేణుకుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్ , బొందుగుల గ్రామశాఖ అధ్యక్షులు బాల్దే శ్రీకాంత్ గోలి ఉదయ్ కిరణ్ నేత తదితరులు పాల్గొని అభినందించారు.

## నాణ్యమైన వైద్యాన్ని అందించి ప్రజల మన్ననలు పొందాలి

పేటలో నూతనంగా ప్రారంభమైన ఎం.ఎస్.హాస్పిటల్



**ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 08 సూర్యాపేట ప్రతినిధి**
సామాన్య,మధ్య తరగతి ప్రజలను గుర్తించి నాణ్యమైన వైద్యాన్ని అందించి వారి మన్ననలు పొందాలని అలీమ్ అత్తార్ మోల్సాబ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎం.ఎస్.హాస్పిటల్ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ నిరుపేదలకు ప్రైవేట్ వైద్యాన్ని అందుబాటులో ఉంచాలని కోరారు. ఆసుపత్రి డాక్టర్ అబీద్ అహ్మద్ మాట్లాడుతూ ఎం.ఎస్. హాస్పిటల్లో 24గంటల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. బి.పి. షుగర్, వాంతులు, విరేచనాలు, కీళ్ళనొప్పులు కీళ్ళ వాతము, పాము, తేలు కాటు, ఫీట్స్, దమ్ము, దగ్గు, పాయిజన్ కేసులతో పాటు విషజ్వరాలు, రక్తహీనత, మైగ్రేన్, న్యూమోనియా, అస్తమా, కిడ్నీ స్టోన్స్, జాండిస్, థైరాయిడ్ సమస్యలు, పక్షవాతం, నరాల సంబంధిత కేసులు, గుండె, చాతి సంబందిత కేసులు చూడడం జరుగుతుందన్నారు. పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకు తమ ఆసుపత్రి 24గంటలు పని చేస్తుందన్నారు. ఆసుపత్రి సేవలను పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్స్ అజీజ్ అహ్మద్, హఫీజ్, డాక్టర్ ఆనంద్, కాకి కృపాకర్రెడ్డి, బండారు రాజా తదితరులు ఉన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ నిర్వహణ



**హైదరాబాద్,8 డిసెంబర్ ప్రజా స్వేచ్ఛ**
భక్తితో నిండిన వైభవోపేతమైన అయ్యప్ప స్వామి మహా పడి పూజ హస్తినాపూర్ కాలనీలో శనివారం ఘనంగా నిర్వహించబడింది. బాలాజీ బిల్డింగ్ సంస్థ అధినేతలు బోనగిరి నరసింహ, రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజ కార్యక్రమం ఆధ్యాత్మిక చైతన్యంతో పరవశించిపోయింది. స్వామి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్వామి అయ్యప్ప భక్తులు సంకల్పాలతో ముందుకొచ్చారు. "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో పరిసరాలు మార్మోగిపోయాయి. అయ్యప్ప నామ స్మరణతో సాగిన భజనలు భక్తజన హృదయాలను ఆవహించాయి. ఈ వేడుకలో కండె సత్యం, కండె నిశాంక్, కుర్నాల కిరణ్ కుమార్, కృష్ణారావు, అభిషేక్, అయ్యప్ప స్వాములు కిషన్, యాదగిరి రావు, చిన్నా, వెంకట్ రెడ్డి, ఫణిధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరిని దేవుని కుమారులుగా మార్చేందు కే యేసు వచ్చాడు

-క్రిస్మస్ సంబురాల్లో అంతర్జాతీయ సువార్తీకులు బ్రదర్ అనిల్ కుమార్



**ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 08 సూర్యాపేట ప్రతినిధి**
యేసుక్రీస్తు క్రైస్తవ మత వ్యాప్తి కోసం భూలోకానికి రాలేదని ప్రజలందరి పాపాలను తొలగించి వారిని దైవకుమారులుగా మార్చేందుకు వచ్చాడని అంతర్జాతీయ సువార్తీకులు బ్రదర్ అనిల్ కుమార్ అన్నారు. విశ్వాస ప్రార్ధన మందిరం ఆధ్వర్యంలో శనివారం రాత్రి స్ధానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన క్రిస్మస్ సంబురాల్లో ఆయన క్రైస్తవులను ఉద్దేశించి సందేశమిచ్చారు. యేసుక్రీస్తు బోదనలు ప్రపంచానికే ఆదృనీయంగా ఉన్నాయన్నారు. ఆయన క్రైస్తవ్యాన్ని వ్యాప్తి చేసేందుకు రాలేదని ప్రజలు మోస్తున్న పాప బారం నుంచి విముక్తి కల్పించేందుకు అందరిని దైవ కుమారులుగా చేసేందుకు వచ్చారన్నారు.అంతకు ముందు ఆరాధన నిర్వహించి ప్రత్యేక ప్రార్ధనలు చేవారు. రెవరెండ్ గుంటూరు బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాస్టర్లు సాల్మన్రాజు,మామిడి సాంసన్, ఎం.ప్రభుదాస్,జాన్మార్క్, గాబ్రియేలు,హజారియా, ప్రేమ్కుమార్,సామేల్ కిరణ్, లాకునాయక్ తో పాటు పెద్ద ఎత్తున క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

## సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ధి : సుదీర్ రెడ్డి



**ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 08 ఎల్ బి నగర్ నియోజకవర్గ ప్రతినిధి**
బాధిత కుమారుడు కిరణ్ కి 2,00,000 రూపాయల ఎల్.ఓ.సీ.అందజేస్తున్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి కొత్తపేట డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ నందు నివాసం ఉంటున్న నర్సింహా తలకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 2,00,000(రెండు లక్షల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మాన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,రుద్ర యాదగిరినేత పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించి ఆర్థిక సాయం చేసిన కల్లూరి రామచంద్రారెడ్డి





**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజ పేట, డిసెంబర్ 8**
రాజపేట మండల కేంద్రానికి చెందిన పెద్దోళ్ల సమ్మయ్య సుమలతల కుమార్తె కల్పన ఉపేందర్ నూతన దంపతులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి ఆశీర్వదించి ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జస్వంత్,రాజాపేట మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్ తదితరులున్నారు

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

– ఏసీపీ రాజు



**ప్రజా స్వేచ్ఛ ఇబ్రహీంపట్నం డిసెంబర్ 08**
సమాజంలో ప్రతీ ఒక్కరు మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం ఏసీపీ కార్యాలయం పరిధిలో సిఐలతో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పచ్చదనాన్ని పర్యావరణాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఇప్పుడు మనం నాటే మొక్కలు రాబోయే తరాలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ను తీసుకోవాలన్నారు . మానవ మనుగడ మొక్కలతోనే సాధ్యమన్నారు . నాటిన మొక్కలను సంరక్షించి వృక్షాలుగా మలచాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజినెస్

# శ్రీమంతులు అడ్డాగా భారత్

**-185 మందితో ప్రపంచ జాబితాలో మూడో స్థానం**
**-2024లో 905 బిలియన్ డాలర్లకు సంపద**



శ్రీమంతులు అడ్డాగా భారత్ మారిపోతున్నది. ప్రతియేటా దేశవ్యాప్తంగా బిలియనీర్లు గణనీయంగా పెరుగుతున్నారు. ప్రస్తుత సంవత్సరానికిగాను భారత్‌లో 185 మంది ఆగర్భ శ్రీమంతులు ఉన్నట్లు యూబీఎస్ తన నివేదికలో వెల్లడించింది. అంతక్రితం ఏడాదితో పోలిస్తే సంపన్నవర్గాలు 21 శాతం మంది పెరిగారని, వీరి మొత్తం సంపద 905.6 బిలియన్ డాలర్లు లేదా రూ.75.19 లక్షల కోట్ల స్థాయిలో ఉన్నదని పేర్కొంది. నికరంగా వీరి సంపద 42 శాతం ఎగబాకిందని తెలిపింది. ప్రపంచ దేశాల శ్రీమంతుల జాబితాలో భారత్ మూడో స్థానంలో ఉన్నదని వెల్లడించింది. 835 మందితో అమెరికా తొలిస్థానంలో నిలువగా, ఆ తర్వాతి స్థానంలో చైనా 427 మంది ఉన్నట్లు యూబీఎస్ తన తాజా బిలియనీర్ల నివేదికలో తెలిపింది. ప్రస్తుత సంవత్సరంలో కొత్తగా 32 మంది బిలియనీర్ల జాబితాలోకి చేరారని తెలిపింది. 2015 నుంచి శ్రీమంతుల సంఖ్య 123 శాతం చొప్పున పెరగడం విశేషం. కుటుంబ వ్యాపారాలు వారీ సంపద పెరగడానికి కీలక పాత్ర పోషించిందని, ముఖ్యంగా భారత్‌లో ఇంచుమించు అన్ని వ్యాపారాల్లో కుటుంబ బిజినెస్‌లు అధికంగా ఉన్నాయని వెల్లడించింది.

### చైనాలో తగ్గుముఖం

అగ్రగామి దేశాలైన అమెరికా, భారత్‌లో బిలియనీర్లు పెరుగుతుండగా, అదే చైనాలో మాత్రం తగ్గుముఖం పడుతున్నారు. చైనాలో కుబేరుల సంఖ్య 93 మంది తగ్గారని నివేదిక పేర్కొంది. మొత్తం సంపద 1.8 ట్రిలియన్ డాలర్ల నుంచి 1.4 ట్రిలియన్ డాలర్లకు పడిపోయింది. కానీ, అమెరికాలో బిలియనీర్ల సంపద 4.6 ట్రిలియన్ డాలర్ల నుంచి 5.8 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. మరోవైపు, 2015లో అంతర్జాతీయంగా 1,757 మంది బిలియనీర్లు ఉండగా, ప్రస్తుతం వీరి సంఖ్య 2,682కి చేరుకున్నారు. మొత్తంగా వీరి సంపద 6.3 ట్రిలియన్ డాలర్ల నుంచి 14 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. 2015 నుంచి 2020 వరకు బిలియనీర్ల సంపద 10 శాతం పెరగగా, 2020 నుంచి ఒక్క శాతానికి పరిమితమైందని తెలిపింది. గడిచిన పదేండ్లలో టెక్ బిలియనీర్లు భారీగా సంపదను సృష్టించారని, 2015లో 788.9 బిలియన్ డాలర్లుగా ఉన్న వీరి సంపద, 2024 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు, ఫిన్‌టెక్, 3డీ ప్రింటింగ్, రోబోటిక్స్ వంటి విభాగాలు దూసుకుపోవడం వీరికి కలిసొచ్చింది. అలాగే పారిశ్రామికవేత్తల సంపద కూడా 480.4 బిలియన్ డాలర్ల నుంచి 1.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకోగా, రియల్ ఎస్టేట్‌కు చెందిన కుబేరుల సంపద కూడా 534 బిలియన్ డాలర్ల నుంచి 692.3 బిలియన్ డాలర్లకు చేరింది.

# వొడాఫోన్ ఐడియా అన్‌లిమిటెడ్ డేటా

**- రూ.365 పైబడిన రీచార్జ్‌తో ఉచితం**




న్యూఢిల్లీ : ప్రయివేటు టెల్కో వొడాఫోన్ ఐడియా (విఐ) సరికొత్త ఆఫర్ 'సూపర్ హీరో ప్రీపెయిడ్'ను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించింది. ఈ ప్లాన్‌తో అర్ధరాత్రి 12 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత అపరిమిత డేటా పొందవచ్చని వెల్లడించింది. ప్రస్తుతం రాత్రి 12 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఉచిత డేటా ఇస్తోంది. ఎంపిక చేసిన సర్కిళ్లలో ఇకపై మరో ఆరు గంటల పాటు అదనంగా ఈ ప్లాన్ అందుబాటులోకి తెస్తోన్నట్లు వెల్లడించింది. రోజువారీ 2జిబి లేదా అంతకంటే ఎక్కువ మొత్తం డేటా కలిగిన ప్లాన్‌తో రీఛార్జి చేసుకున్న వారికి సూపర్ హీరో ప్రీపెయిడ్ ప్లాన్ ప్రయోజనాలను అందిస్తోన్నట్లు పేర్కొంది. అదే విధంగా రూ.365పైబడి రీఛార్జి చేసుకున్న వారికి ఈ ఆఫర్ వర్తిస్తుందని తెలిపింది.

# ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో 'అమితాబ్ ఎఐ' సేవలు



కృత్రిమ మేధా (ఎఐ) సాయంతో తమ ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలను అందిం చాలని నిర్ణయించామని ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ వెల్లడించింది. తమ బ్యాంక్ శాఖల్లో ఎఐ పవర్డ్ హెూలో గ్రాఫిక్ డిజిటల్ అవతార్‌ను ప్రవేశ పెట్టినట్లు తెలిపింది. తొలుత ముంబయిలోని ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ జుహు శాఖలో ఈ సేవలను ప్రారంభించినట్లు వెల్లడించింది. బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ రూపంతో ఇది హెూలోగ్రామ్ లాగా కనిపించి వినియోగదారులకు సాయం అందించనుందని పేర్కొంది. బ్యాంకులో ఉండే హెూలోగ్రాఫిక్ ఎక్స్‌టెండెడ్ రియాలిటీ (హెచ్‌ఎక్స్ఆర్) పరికరం సాయంతో డిజిటల్ అవతార్‌తో నేరుగా సంభాషించొచ్చని పేర్కొంది. దీని ద్వారా బ్యాంక్ సేవలు, ఉత్పత్తులకు సంబంధించిన సమాచారం పొందవచ్చని.. త్వరలోనే మరిన్ని శాఖల్లో ఈ ఎఐ సేవలను అందుబాటులోకి తేనున్నట్లు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ బిజినెస్ ఎక్సలెన్స్ అండ్ కార్పొరేట్ స్ట్రాటజీ హెడ్ శ్రీపాద్ షెండే తెలిపారు.

# అండర్-19 ఆసియా కప్ ఫైనల్ యువ భారత్ ఓటమి..




అండర్-19 ఆసియా కప్ ఫైనల్‌లో టీమిండియా టైటిల్ పోరాటం మరోసారి తడబడింది. ఫైనల్‌లో టీమిండియాను ఓడించి వరుసగా రెండోసారి బంగ్లాదేశ్ రెండోసారి టైటిల్‌ను నెగ్గింది. దుబాయ్ వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 59 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ రిజాన్ హుస్సేన్ 47 పరుగుల ఇన్నింగ్స్‌తో 49.1 ఓవర్లలో 10 వికెట్లకు 198 పరుగులు చేసింది. దీంతో భారత జట్టు కేవలం 139 పరుగులు చేసి 35.2 ఓవర్లలో ఆలౌట్ అయింది. అండర్-19 ఆసియా కప్ టైటిల్‌ను బంగ్లాదేశ్ వరుసగా రెండోసారి గెలుచుకుంది. అంతకుముందు, గత ఏడాది యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (%ఖూజు%)ని 195 పరుగుల తేడాతో ఓడించింది. అండర్-19 ఆసియా కప్ 11వ సీజన్ కాగా.. ఈ టోర్నీలో భారత జట్టు ఎనిమిది సార్లు టైటిల్‌ను నెగ్గింది. 2023లో జరిగిన అండర్-19 ఆసియా కప్ సెమీ-ఫైనల్స్‌లో బంగ్లాదేశ్ చేతిలో భారత్ నాలుగు వికెట్ల తేడాతో ఓటమిపాలైన విషయం తెలిసిందే ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లా జట్టు 49.1 ఓవర్లలో 198 పరుగులు చేసింది. ఇక 199 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా 139 పరుగులకు పరిమితమైంది. మ్యాచ్ ఆసాంతం యువ టీమిండియా ఎక్కడా మ్యాచ్‌పై పట్టుబిగించిన పరిస్థితి కనిపించలేదు. క్రమం తప్పకుండా వికెట్లు పడుతూ వచ్చాయి. టీమిండియా ఇన్నింగ్స్‌లో కెప్టెన్ మహ్మద్ అమాన్ చేసిన 26 పరుగులే అత్యధికం. చివరలో హార్దిక్ రాజ్ 24 పరుగులు చేయడంతో టీమిండియా ఆ స్కోరైన చేయగలిగింది. కేపీ కార్తికేయ 21, ఆంద్రీ సిద్ధార్థ్ 20 పరుగులు చేశారు. ఇక ఐపీఎల్ స్టార్ వైభవ్ సూర్యవంశీ 9 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఆయుష్ ఒక పరుగు మాత్రమే తీశాడు. భారత జట్టులోని స్పెషలిస్ట్ బ్యాటర్ ఎవరూ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. టీమిండియా మొదటి ఐదు ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 24 పరుగులు చేసింది.

## స్పోర్ట్స్

# మా పెళ్లికి రండి..! సచిన్‌ను ఆహ్వానించిన పీవీ సింధు జంట..



భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతోంది. ఈ నెలలో ఆమె హైదరాబాద్‌లో నివసించే వెంకట దత్త సాయితో ఏడు అడుగులు వేయబోతున్నది. 22న ఉదయపూర్‌లోని లేక్స్ నగరంలో వివాహం జరగనున్నది. ఈ క్రమంలో ఆదివారం కాబోయే భర్తతో కలిసి భారత దిగ్గజ బ్యాట్స్‌మెన్ సచిన్ టెండూల్కర్‌ను కలిసింది. సింధు, వెంకట దత్త సాయి జోడీ లెజెండరీ ప్లేయర్‌ను తమ పెళ్లికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సచిన్ సోషల్ మీడియా వేదికగా ఫొటోను షేర్ చేశారు. త్వరలోనే వైవాహిక జీవితంలో అడుగుపెడుతున్న జంటకు వారిద్దరికీ శుభాకాంక్షలు తెలిపారు. పెళ్లికి రావాలని ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపాడు. ఇద్దరూ జీవితాంతం అద్భుతమైన జ్ఞాపకాలతో ఆనందంగా ఉండాలని సచిన్ ఆకాంక్షించారు.డబుల్ ఒలింపిక్ పతక విజేత, బ్యాడ్మింటన్ స్టార్ అయిన పీవీ సింధు పోసెడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్న హైదరాబాద్‌కు చెందిన వెంకట దత్త సాయిని వివాహం చేసుకోనున్నది. డిసెంబర్ 20 నుంచి వివాహ వేడుకలు మొదలవనున్నాయి. 22న ఉదయ్‌పూర్‌లో వివాహం జరుగనున్నది. రెండు కుటుంబాలు 24న హైదరాబాద్‌లో రిసెప్షన్ నిర్వహించనున్నారు. రెండు కుటుంబాలకు మధ్య పరిచయం ఉండగా.. నెలరోజుల కిందట వివాహం నిశ్చయించారు. జనవరి నుంచి మళ్లీ పీవీ సింధు షెడ్యూల్ బిజీ ఉండనుండగా.. పెళ్లికి సాధ్యమయ్యే విండో ఇది మాత్రమేనని ఆమె తండ్రి పీవీ రమణ పేర్కొన్నారు. వచ్చే సీజన్‌కు ప్రాధాన్యతత నేపథ్యంలో సింధు తన శిక్షణను త్వరలో మొదలుపడుతుదని చెప్పారు.

# ఇంగ్లండ్‌దే టెస్టు సిరీస్



న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న ఇంగ్లండ్ క్రికెట్ జట్టు వరుస విజయాలతో టెస్టు సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుంది. వెల్లింగ్టన్ వేదికగా ఆదివారం ముగిసిన రెండో టెస్టులో బెన్ స్టోక్స్ సేన 323 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఆతిథ్య జట్టు ఎదుట 583 పరుగుల కొండంత లక్ష్యాన్ని నిలపగా.. కివీస్ 54.2 ఓవర్లలో 259 పరుగులకే కుప్పకూలింది. టామ్ బ్లండెల్ (115), నాథన్ స్మిత్ (42) మినహా మిగిలినవారంతా విఫలమయ్యారు. అంతకుముందు ఓవర్ నైట్ స్కోరు 378/5తో మూడో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన ఇంగ్లీష్ జట్టు.. రెండో ఇన్నింగ్స్‌లో 427/6 పరుగుల వద్ద డిక్లేర్డ్ చేసింది. రికార్డుల వీరుడు జో రూట్ (106) మరో శతకాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. బౌలింగ్‌లో స్టోక్స్ (3/5), వోక్స్ (2/20), కార్స్ (2/53) రాణించారు.




# ఐటమ్‌సాంగ్స్ ఇక చేయను



కిస్సిక్' అంటూ 'పుష్ప2'లో శ్రీలీల చేసిన సందడి అంతా ఇంతాకాదు. తనందులో చేసింది ఓ పాటే అయినా.. హీరోయిన్‌కి వచ్చినంత పేరొచ్చింది. అయితే.. ఫిల్మ్ వర్గాల సమాచారం ప్రకారం శ్రీలీల కెరీర్‌లో తొలి ఐటమ్ సాంగ్.. చివరి ఐటమ్ సాంగ్ కూడా 'కిస్సిక్' సాంగేనట. ఇక జీవితంలో తను ఐటమ్ నంబర్ చేయదని తెలుస్తున్నది. నిజానికి చిరంజీవి 'విశ్వంభర'లో కూడా ఓ ఐటమ్ సాంగ్‌కి శ్రీలీలను అడిగారు ఆ ఆఫర్‌ని తను సున్నితంగా తిరస్కరించిందని ఫిల్మ్‌వర్గాల భోగట్టా. అయితే.. 'పుష్ప2'కు ఉన్న క్రేజ్‌ని దృష్టిలో పెట్టుకొని, తొలి పార్ట్‌లో సమంత ఐటమ్‌సాంగ్ చేసింది కాబట్టి, మలి పార్ట్‌లో తాను చేయడం సబబేనని భావించి ఈ పాటను శ్రీలీల అంగీకరించిందని తెలుస్తున్నది. రీసెంట్‌గా ఇలాంటి ఆఫర్లు ఎన్ని వస్తున్నా.. ఎంత పారితోషికాన్ని ఆఫర్ చేస్తున్నా శ్రీలీల మాత్రం కేర్ చేయడం లేదట. 'చేస్తే హీరోయిన్‌గానే చేస్తా.. లేకపోతే ఖాళీగా ఉంటా.. అంతేకానీ.. ఐటమ్ సాంగ్స్ మాత్రం చేయను' అని ఖరాకండీగా చెప్పేస్తున్నదట. ఈ నెల 25న నితిన్‌కు జోడీగా ఆమె నటించిన 'రాబిన్‌హుడ్' సినిమా విడుదల కానుంది. అంతేకాక, తమిళంలో శివకార్తికేయన్‌తో కూడా ఓ సినిమా చేస్తున్నది శ్రీలీల.


# స్టన్నింగ్‌గా విజయ్ సేతుపతి విడుదల పార్ట్ 2 ట్రైలర్

కోలీవుడ్ డైరెక్టర్ వెట్రిమారన్ -విజయ్ సేతుపతి వస్తోన్న సీక్వెల్ ప్రాజెక్ట్ విడుదల పార్ట్ 2 . సూరి మరో ప్రధాన పాత్రలో నటిస్తోన్న ఈ సీక్వెల్‌లో మంజు వారియర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. ప్రాంతం, జాతి, భాష అని జనాల్ని ఒకటిగా చేసే పని నేను మొదలుపెట్టినప్పుడు ఏర్పాటు చేసిన ఈ కులం, మతం, వేర్పాటు వాదం దేనితోను మీరు రాజకీయం చేయలేకపోయారు. అప్పుడు మొదలైందీ భయం అంటూ షురూ అయిన ట్రైలర్ హింస మా భాష కాదు.. కానీ ఆ భాష కూడా మాకు మాట్లాడం వచ్చనే డైలాగ్స్ వెనుక బడిన ప్రజల కోసం పోరాడే పెరుమాళ్ స్టోరీ నేపథ్యంలో సినిమా సీరియస్ ట్రాక్‌తో ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేసింది. ఈ చిత్రానికి ఇళయరాజా సంగీతం అందిస్తున్నాడు. ఈ మూవీని డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఈ ఫ్రాంచైజీలో విజయ్ సేతుపతి గిరిజనులకు అండగా నిలిచే పెరుమాళ్ వాథియార్ పాత్రలో నటిస్తున్నాడు విజయ్ సేతుపతి. మక్కల్ సెల్వన్‌కు జోడీగా మంజువారియర్ నటిస్తోంది. అడవి బిడ్డలైన గిరిజనులకు, పోలీసులకు మధ్య నడిచే పోరాటం నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది.

# ఇక ఆ ఆడియన్స్ వైపే నాని ఫోకస్..!



తెలుగు ఇండస్ట్రీలో ఇప్పటికే ఓ మాస్ రాజా ఉన్నాడు.. మాస్ హీరోలు ఎంత మంది ఉన్నా మాస్ రాజా అంటే మాత్రం వెంటనే గుర్తుకొచ్చేది హీరో రవితేజనే. ఇప్పుడా బిరుదు కోసం సీరియస్‌గా పోటీ పడుతున్నాడు నేచురల్ స్టార్ నాని. పోటీ పడటం కాదు.. వీలైనంత త్వరలో ఆ చైర్ చేజిక్కించుకోవాలని చూస్తున్నాడు. ఇంత అర్జంట్‌గా నాని మాస్‌పై ఫోకస్ చేయడానికి కారణమేంటి..?నాని మంచి ఫామ్‌లో కొనసాగుతున్నాడు. 2017 తర్వాత నానికి 2023 బాగా కలిసొచ్చింది. మొదట్లో దసరా, చివర్లో హాయ్ నాన్నతో దాదాపు 170 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసారు ఈ హీరో. ఇదే దూకుడు 2024లో కొనసాగించారు. మొన్నొచ్చిన సరిపోదా శనివారం కూడా మంచి వసూళ్లు సాధించింది. నాని కెరీర్‌లో దసరా తర్వాత రెండో రూ. 100 కోట్ల సినిమాగా నిలిచింది. దసరా తర్వాత హాయ్ నాన్న అంటూ క్లాస్ సినిమా చేసారు కానీ.. సరిపోదా శనివారం తర్వాత నాని ఆలోచనలన్నీ మాస్ వైపే వెళ్ళిపోతున్నాయి. ప్రస్తుతం హిట్ 3 పూర్తిగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్. సినిమా ఎలా ఉండబోతుందో టీజర్ చూస్తుంటేనే అర్థమైపోతుంది. దీని తర్వాత మరింత వయెలెంట్ సినిమా చేయబోతున్నారు నాని.శ్రీకాంత్ ఓదెలతో నాని చేయబోయే పారడైజ్ రూత్‌లెస్ మాస్ సినిమా. ఇందులో నాని క్యారెక్టర్ కూడా అలాగే ఉండబోతుంది. దీని తర్వాత సుజీత్ దర్శకత్వంలో ఓ యాక్షన్ సినిమా ఉండబోతుంది. ఇలా నాని కమిటైన అన్ని సినిమాలు ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్లే. మొత్తానికి రాబోయే రెండేళ్లు నానిలో కేవలం మాస్‌ను మాత్రమే చూడబోతున్నామన్నమాట




# ఓటీటీలో నరుడి బ్రతుకు నటనకు సూపర్ రెస్పాన్స్

శివ కుమార్ రామచంద్రవరపు, నితిన్ ప్రసన్న, శృతి జయన్, ఐశ్వర్య అనిల్ కుమార్, వీవీఏ రాఘవ్, దయానంద్ రెడ్డి లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం 'నరుడి బ్రతుకు నటన' రిషికేశ్వర్ యోగి దర్శకత్వం వహించాడు. ఈ చిత్రం అక్టోబర్ చివరి వారంలో థియేటర్లలో విడుదలైంది. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో థియేటర్లలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేసిన ఈ మూవీ ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. ఈ మూవీ పాపులర్ తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫాం ఆహాతోపాటు అమెజాన్ ప్రైం వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. కాగా డిజిటల్ ప్లాట్‌ఫాంలలోనూ సూపర్ రెస్పాన్స్ రాబట్టుకుంటోంది. ఇంటెన్స్, యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులను ఎంగేజ్ చేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది నరుడి బ్రతుకు నటన. ఇంకేంటి మీరు కొత్తదనంతో కూడిన కథలను ఇష్టపడే ప్రేక్షకులైతే సినిమాపై ఓ లుక్కేయండి మరి. ఈ చిత్రాన్ని టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ 'పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ పై టీజీ విశ్వప్రసాద్, సుకుమార్ బోరెడ్డి, డాక్టర్ సింధు రెడ్డి సంయుక్తంగా తెరకెక్కించారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492